ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 12, ఫిబ్రవరి 2025 16 పేజీలు





## అనాథ శరణాలయాన్ని సజావుగా నడపండి : జడ్జి భానుమతి

8వ పేజీలో...



## ఎండీ దెబ్బకు కదులుతున్న..
# కూసాలు

- ఆయిల్‌ఫెడ్‌లో ఇన్నాళ్ళకు మంచిరోజులు
- రాష్ట్రంలోని ll నర్సరీలపై సమగ్ర విచారణ షురూ..
- ఒకటొకటిగా బయటపడుతున్న అక్రమాలు
- నారాయణ్‌పేట్ లో 30వేల సీడ్‌లింగ్స్ దారిమళ్ళాయా
- మౌఖిక ఆదేశాలతో సరుకు తరలిపోయిందా
- కన్నమనూర్ ఇంచార్జి ఏం చెబుతారో చూడాలి
- అవినీతికి రేగళ్లపాడు షాట్ తగిలినట్లేనా

**భద్రాద్రికొత్తగూడెం-ప్రభాతవార్త ప్రతినిధి :** ఖమ్మం జిల్లా రేగళ్లపాడు నర్సరీలో బయటపడ్డ పామాయిల్ అంట్ల కుంభకోణం యావత్ తెలంగాణా రాష్ట్రాన్నే ఓ కుదుపు కుదిపేస్తున్నట్లు కనిపిస్తున్నది. విశ్వసనీయ వర్గాలు అందిస్తున్న సమాచారం మేరకు తీగలిగితే అక్రమాల డొంకలన్నీ కదిలిపోతున్నట్లు తెలుస్తున్నది. ఇన్నేళ్ళుగా తెలంగాణా ఆయిల్‌ఫెడ్‌లో సాగుతున్న నియంత పాలనకు ఇక తెరపడే శుభఘడియలు సమీపిస్తున్నాయనే అభిప్రాయాలు కూడా కొన్ని రైతు సంఘాల నుంచి వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుత మేనేజింగ్ డైరెక్టర్ యాస్మిన్‌బాషా ఈ మహత్కార్యానికి వేసిన తొలి అడుగు.,ఆదిలోనే సత్ఫలితాలనిస్తున్నట్లు వెల్లడవుతున్నది. ఎప్పుడైతే రేగళ్ళపాడు నర్సరీలో ఏకంగా 3లక్షల కన్‌సైన్‌మెంట్ ఫెయిలయిందో., ఇది పెనుదుమారాన్ని రేపిన సంగతి పాఠకులకు గుర్తుండే ఉంటుంది.

ఫెడరేషన్‌లో ఈ పర్యవసానం కల్లోలాన్ని రేపిందనే చెప్పాలి. కోస్టారికా నుంచి తెప్పించుకున్న కన్‌సైన్‌మెంట్ ఎప్పుడైతే జన్యులోపంతో చతికిల పడిందో.,ఇంకేముందీ గత బిఆర్ఎస్ హయాంలో విదేశాలనుంచి దింపుకున్న 70లక్షల సీడ్‌లింగ్స్ నాణ్యత ప్రశ్నార్థకమైంది. ఇందులో ఎన్ని లక్షలు పనికొస్తాయో ఎన్ని పెంటమీద పారేయాలో తెలియని దౌర్భాగ్యం దాపురించింది. కోటానుకోట్ల రైతు ధనాన్ని వెచ్చించి కొనుగోలు చేసిన సరుకుమీద ఇలా మచ్చపడితే ఇంతకన్నా అక్రమం

2వ పేజీలో...




# బర్డ్ ఫ్లూ.. కలకలం

### మధిర సెగ్మెంట్లో చికెన్ అమ్మకాలపై అప్రమత్తం

**మధిర ప్రభాతవార్త :** దేశంలోని పలు రాష్ట్రాలతో పాటు సరిహద్దు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్లో కోళ్లకు బర్డ్ ఫ్లూ వైరస్ సోకినట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో మధిర నియోజకవర్గ పరిధిలో ప్రజల్లో ఆందోళన నెలకొంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలోని సరిహద్దు జిల్లాల నుండి నియోజకవర్గ పరిధిలోని నలుమూలలకు కోళ్ల సరఫరా కొనసాగుతుండడం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు.

16లో..

## వంకర టింకర..
# కాలువలు



**కొత్తగూడెం, ప్రభాతవార్త:** "మేం గీసిందే ప్లాన్... మేం చెప్పినట్లే జరగాలి... అధికారం మొత్తం మా చేతిలోనే ఉంది... వంకర టింకరగా ఉన్నా కానీ అదే ప్లాన్‌తో నిర్మాణాలు చేపట్టండి" అన్నట్లుగా ఉంది కొత్తగూడెం మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ అధికారుల తీరు. ఎవరేమనుకుంటే మాకెందుకు, అవినీతి సొమ్ముతో మా జేబులో నిండితే చాలు అన్న చందంగా కొత్తగూడెం మున్సిపాలిటీ ఇంజనీరింగ్ శాఖలోని కొందరు అధికారులు ప్రవర్తిస్తున్నారు. మున్సి పల్ పరిధిలోని 33 వార్డులలో డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్‌తో కాలు వలు, రోడ్లు నిర్మాణం చేపడుతున్నారు. ఈ నిర్మాణాలే ఇంజనీరింగ్ శాఖలోని ఒక అధికారికి కాసులు కురిపిస్తు న్నాయి. కాంట్రాక్టర్ల వద్ద కమిషన్‌లే కాక, కొన్ని వార్డులలో పలుచోట్ల కాలువలకు అడ్డంగా ఉన్న ఇండ్లనికూల్చ కుండా ఉంచేందుకు లక్షల రూపాయల ముడుపులు తీసుకున్నట్లు ఇంజనీరింగ్ శాఖ అధికారిపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అభివృద్ధి మాటున అవినీతి జరుగుతుందని మున్సిపాలిటీ ప్రజలు చర్చించుకుంటున్నారు. కాలువలు నిర్మించే సమయంలో నిర్మాణానికి ఇండ్లు అడ్డంగా వస్తే పేదవాడికొక నీతి, ధనిక వర్గానికి

2వ పేజీలో...

- అధికారులకు కాసులు కురిపిస్తున్న డ్రైనేజీలు
- ఇళ్ల యజమానులతో ఇంజనీరింగ్ అధికారుల ఒప్పందం
- అభివృద్ధి మాటున అవినీతి
- రాజకీయ నాయకుల పై నెట్టేస్తున్న అధికారులు
- మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు

## అమావాస్య చంద్రుడు .. ఈ ఆఫీ'సారూ'

- -జాడ లేని ఫుడ్ సేఫ్టీ అధికారులు
- -తినుబండారాలపై తనిఖీలు కరువు
- -ఇల్లందులో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఆహార వ్యాపారులు
- -అడిగే వారు లేకపోవడంతో అడ్డగోలు కల్తీ
- -యద్ధేశ్చగా లూటీ ఐట్డేటెడ్, పాడైపోయిన వస్తువుల అమ్మకాలు
- -రోగాల భారిన పడుతున్న ప్రజలు



ఇల్లందుటౌన్, ప్రభాతవార్త :

3వ పేజీలో...

# ఎండి దెబ్బకు కదులుతున్న కూసాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

మరేముంటుంది. ఈ క్రమంలో రేగళ్ళపాడు కల్లోల నేపథ్యంలో టిఎస్ ఆయిల్‌ఫెడ్ ఎండి యాసిన్‌బాషా తీవ్రంగా స్పందించారు. తెలంగాణా వ్యాప్తంగా ఉన్న 11 నర్సరీల నాణ్యత మీద దృష్టిపెట్టారు. నిపుణుల సాయంతో తనిఖీలు మొదలెట్టారు. సిబ్బందిని పరుగులు పెట్టించారు. ఈ సందర్భంగానే మహబూబ్‌నగర్‌నుంచి విడివడి ప్రత్యేకంగా ఏర్పడ్డ నారాయణ్‌పేట్ జిల్లా "కనమనూర్" ఆయిల్‌ఫెడ్ నర్సరీ లో ఏకంగా 30వేల సీడ్‌లింగ్స్ దారి తప్పినట్లు ప్రచారం జరుగుతున్నది. రికార్డుల్లో చూపకుండా ఏదో "నోటిమాటతో" మరో ప్రాంతానికి పంపేసినట్లు చెవులు కొరుక్కుంటున్నారు. ఎండి యాస్మిన్‌బాషా నిర్వహించిన స్పెషల్‌డ్రైవ్ సందర్భంగానే గుట్టు బయట పడిందంటున్నారు. డిశెంబర్-2024 నెల్లో రంగారెడ్డి జిల్లాకు సరఫరాచేశారని, ఐతే ఎక్కడా లిఖితపూర్వక ఆదేశాలు గానీ.,రికార్డు ఎంట్రీలుగానీ లేవని ధృవపడని వార్తల ద్వారా వెల్లడవుతున్నది. ఇదే నిజమైతే ఆ మౌకిక ఆదేశాలిచ్చిందెవరు ? అలా నోటిమాటతో చెప్పినంత మాత్రాన వాళ్ల మాట వినేసి ఇక్కడి ఇంచార్జి అమాయకంగా తలూపేశారా ? దీన్లో ఏదైనా వత్తిడి చేశారా ? అసలా సరుకు ఎక్కడికి చేరింది ? అనే ప్రశ్నలకు సమాధానాలు దొరకాల్సి ఉంటుంది. నిజంగా ఇది జరిగిందా లేదా అనేదాన్ని ఇదిమిద్ధంగా ధృవీకరించుకునేందుకు ఇక్కడి ఇంచార్జి సమీనాబేగం కు ప్రభాతవార్త బృందం మంగళవారం రాత్రి 8గంటల సమయంలో ఫోన్ చేస్తే ఆమె కాల్‌కు అటెండ్ కాలేదు. ఒకవేళ ఆమె మాట్లాడిఉంటే ఇందులో వాస్తవాలేంటో, అసలిది దుష్ప్రచారామా లేక ఇంకేదైనా జరిగిందా అనేది తెలిసి ఉండేది. మొత్తానికి ఇక్కడి నర్సరీలో మాత్రం ఏదో అలజడి రేగుతున్నట్లు తెలుస్తున్నది. తొలి కాంట్రాక్టర్ ని తప్పించి ఇంకెవరికో అప్పగించారని కూడా అంటున్నారు. అసలిది ఎంతవరకూ కరెక్టో తెలియదు. ఒకవేళ నిజమైతే.,మొదటి కాంట్రాక్టర్ ఎవరు ?వారు ఎవరికైనా బినామీగా నిలబడ్డారా ? ఇతన్ని తప్పించడానికి గల కారణాలేమై ఉండొచ్చు ? అనే ప్రశ్నల దొంతర మెదళ్ళను తొలిచేస్తుంది. తత్తిమా నర్సరీల్లో ఏం జరుగుతున్నదో అంతా అనుమానమే. ఫలానా చోట భేషుగ్గా ఉందనే పరిస్థితి ఎప్పుడూ లేదుకదా. సరే వాటి సంగతి పక్కన పెడితే.,కనమనూర్ కమామిషు సస్పెన్స్ వీడాలంటే ఇంచార్జిగా వ్యవహరిస్తున్న సమీనాబేగం స్పందించాలి. చూద్దాం ఏం జరుగుతుందో.

# వంకర టింకర కాలువలు...

**(మొదటి పేజీ తరువాయి..)**

ఒక నీతి అనే విధంగా మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల చర్యలు ఉంటున్నాయి. చేయి తడిపితే కాలువని ఎన్ని వంకరైనా తిప్పేస్తారు. పేదవాడు అరడుగు జరిగినా నిర్దాక్షిణ్యంగా నిర్మాణాలను కూల్చేస్తారని ప్రజలు వాపోతున్నారు.

ఏడవ వార్డులో నాలుగు అడుగులు జరిపి కాలువ నిర్మాణం విజయవాడ జాతీయ రహదారిపై రామవరంలోని ఇందిరా గాంధీ బొమ్మ ఎదురుగా గల రోడ్డులో డిఎంఎఫ్ నిధులతో సైడ్ కాలువలు నిర్మిస్తున్నారు. ఆ రోడ్డంతా ఒకే కొలతతో రెండు పక్కల కాల్వలు నిర్మించేందుకు తవ్వకాలు జరిపారు. ఒకపక్క కాలువను నిర్మించేశారు. మరో పక్క మాత్రం సుమారు 50 అడుగుల మేర నాలుగు ఫీట్లు బయటికి జరిపి, రోడ్డుని ఆక్రమించి కాలువను నిర్మిస్తున్నారు. ఒక వ్యాపారి ఇంటికి అనుకూలంగా కాలువని వంకర టింకర గా మలిచి కడుతున్నారు. దీంతో రాకపోకలకి ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంది. అంతేకాకుండా రోడ్ చిన్నగా అవడం వలన,ఎప్పుడైనా ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తినా, అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా తిరిగే పరిస్థితి లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గత నెల 30వ తేదీన స్థానికులు అందరూ కలిసి మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి ఫలితం లేదని, కాలువకి అడ్డంగా నాలుగు అడుగుల మేరకు ఉన్న అక్రమ నిర్మాణాన్ని కూల్చడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ఫిర్యాదుపై మున్సిపల్ కమిషనర్ స్పందించి తమ ముందే మున్సిపాలిటీ ఇంజనీరింగ్ డీఈ రవికుమార్‌కు కాలువలు వంకర టింకరగా ఉండకుండా, రోడ్డుకి ఇరు పక్కల ఒకే విధంగా ఉండేలా చర్యలు చేపట్టాలని తమ ముందే ఆదేశించారని, అయినప్పటికీ డి.ఈ రవికుమార్ మా ప్రాంతానికి వచ్చి కాలువ నిర్మాణాన్ని పరిశీలించి, ఇంటి యజమానితో మాట్లాడి.. అక్రమ కాలువ నిర్మాణానికి అండగా నిలుస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నేపద్యంలోహడావిడిగా కాలువకి బెడ్లు పోసేందుకు భారీ మిక్సర్, ఇతర పరికరాలతో నిర్మాణం చేపట్టేందుకు సిబ్బంది రాగా స్థానికులు అడ్డుకున్నారు. ఇంజనీరింగ్ అధికారుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**- అధికారులకు కాసులు కురిపిస్తున్న డ్రైనేజీలు**

మున్సిపాలిటీలో ఏ కాలువను నిర్మించాలన్నా, ప్లానింగ్‌కి అడ్డంగా ఉన్న ఇండ్ల ప్రహరీలను, ఇండ్లను, గోడలను తొలగించి మాత్రమే కాలువలని రోడ్‌కి ఇరుపక్కల సమానంగా నిర్మిస్తారు. నిబంధనల ప్రకారం కాలువకి అడ్డుగా ఉన్న నిర్మాణాలను తొలగించి సైడ్ కాలువలు నిర్మిస్తారు. నిబంధనలకు విరుద్ధంగా రామవరం లోని ఏడో వార్డులో కాలువ నిర్మాణం చేపడుతున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై మున్సిపల్ కమిషనర్ శేషాంజనేయస్వామి ఎటువంటి పొరపాట్లు జరగకుండా నిబంధనల ప్రకారం కాలువ నిర్మించాలని అధికారులను ఆదేశించినట్లు స్థానికులు తెలుపుతున్నారు. అయినా కానీ టౌన్ ప్లానింగ్ అధికారి, సదరు డీఈలు మాట వినకుండా తమకు తోచినట్లుగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఇదే కాలువ నిర్మాణంపై టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ విచిత్రమైన వివరణలు ఇస్తున్నారు. కాలువకి అడ్డంగా ఉంటే నిర్మాణాన్ని కూల్చేయమంటారా అంటూ స్థానికులకు చెప్పడం విడ్డూరంగా ఉంటోంది. ఇన్ని రోజుల నుంచి స్థానిక ప్రజలు ఎక్కడికి వెళ్లారని, కాల్వ కట్టే సమయంలోనే వీళ్ళకి అక్రమ నిర్మాణాలు కనిపించాయా అంటూ ప్రశ్నించారు. కాలువకి అడ్డంగా ఉన్న నిర్మాణాలను ఎలా కూలుస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాలను సైతం భేఖాతరు చేస్తూ ఇంజనీరింగ్ అధికారులు కాలువ నిర్మాణం పట్ల తప్పుడు సమాచారం అందించి కమిషనర్‌ను పక్కదోవ పట్టిస్తున్నారని ఏడవ వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు.

**- గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం...**

డ్రైనేజీ కాలువ నిర్మాణం విషయంలో మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో వార్డు ప్రజలంతా కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. అయినా కానీ సదరు డీఈ, టీపీవోలు తమకు తోచినట్లుగానే నిర్మాణాలు చేపడుతున్నారు. ఒకవైపు మంచిగా నిర్మించినా కానీ మరోవైపు మాత్రం ఓవ్యక్తి వద్ద భారీగానే ముడుపులు తీసుకొని అతని ఇంటి వద్దకు రాగానే నాలుగు అడుగులు రోడ్డువైపు కాలువను జరిపి నిర్మాణం చేపడుతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే మీకేం అవసరం.. మేం ఇలానే నిర్మిస్తామంటూ సదరు అధికారులు వాదించడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అత్యవసర సమయంలో ఈ రోడ్డుపై అంబులెన్స్ కూడా పట్టదని, ఆటోలు కూడా తిరిగే పరిస్థితి లేకుండా పోతుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్మాణానికి అడ్డుగా ఉండే వాటిని తొలగించి సక్రమంగా కాలువ నిర్మానాలు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# రఘునాథపాలెం ముఖ్య నాయకులతో కేటీఆర్ సమావేశం

రఘునాథపాలెం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



ఖమ్మం నియోజకవర్గ ముఖ్య నాయకులతో మాజీ మంత్రి కేటీఆర్ మంగళవారం మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథపాలెం సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు మాదంశెట్టి హరిప్రసాద్, బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరు నాయక్, ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. వచ్చే ఎంపీటీసీ, జడ్పిటిసి సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలని కేటీఆర్ దిష నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండలంకు సంబంధించి 37 గ్రామాల తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు దంసలాపురంలో లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణం

ఖమ్మం కార్పొరేషన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ఖమ్మం నగరంలోని 16వ డివిజన్ దంసలాపురం గ్రామంలో 12 బుధవారం రాత్రి 8 గంటలకు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణం మహోత్సవం జరగనున్నట్లు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయ వ్యవస్థాపకులు కీర్తిశేషులు అచ్చయ్య స్వామి కుమారుడు నరసింహారావు స్వామి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నరసింహస్వామి ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల 13వ వార్షిక బ్రహ్మోత్సవం కనుల పండుగగా జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కల్యాణ మహోత్సవం తిలకించేందుకు ఖమ్మం నగరంతో పాటు, చింతకాని, బోనకల్,ఖమ్మం రూరల్ మండలాల నుంచి సుమారు 5000 మందికి పైగా భక్తులు హాజరు కారునట్లు నరసింహస్వామి తెలిపారు. స్వామి వారి కళ్యాణం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో రావాలని, వచ్చే భక్తులకు ఇలాంటి ఆసౌకర్యం కలగకుండా భోజన వసతితోపాటు, తాగునీరును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అర్బన్ పోలీసుల సహకారంతో ప్రత్యేక పార్కింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.



# కీచక టీచర్ కి దేహశుద్ధి

**- పెళ్లైంది ఇద్దరు పిల్లలు, వేరే మహిళతో అక్రమ సంబంధం**

**- సహనం కోల్పోయిన భార్య**

**- గ్రామస్థులతో కలిసి ఇరువురికి దేహశుద్ధి**

చుంచుపల్లి, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండాలో జరిగిన గాద... అజ్మీరా హరిదాసు మునియా తండాలో గల యస్.జీ.టీ గవర్నమెంట్ టిచర్. ఇతనికి పదహేను సంవత్సరాల క్రిందట పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామానికి చెందిన విజయ అనే మహిళతో వివాహం జరిగింది. విరి వివాహ జీవితంలో వీరికి ఇద్దరు మగ పిల్లలు సంతానం. యధావిధిగా స్కూల్ టైం కి వెళ్లి స్కూల్ ఐపోగానే వచ్చే హరిదాసు రాత్రిళ్లు ఇంటికి రావడం మానేశాడు. అనుమానం వచ్చి భార్య విజయ నిలదీయగా చెప్పే సమాధానం కరెక్ట్ ఉండేది కాదు, భార్య ఒక సారి భర్తను అనుసరించి ఎక్కడికి వెళుతున్నాడు అని వెంబడించగా చుంచుపల్లి తండాలో వేరే మహిళతో దొరికాడు. ఇరువురిని నిలదియగా తాను ఈ మహిళను వివాహం చేసుకున్నాను. నితో, నీ పిల్లలతో నాకు ఎటువంటి సంబంధం లేదు.. నేను ఈ మహితోనే ఉంటాను... అని భార్యను కొట్టి పంపించేసాడు. పాల్వంచ పోలీస్ స్టేషన్ లో విజయ పిర్యాదు చేయగా ఎస్సై వారిని పిలిపించి మాటలడగా నేను ఎప్పుడో ఈ మహిళను పెళ్లి చేసుకున్న అని నా భార్యకి నాకు ఏటువంటి సంబంధం లేదు చెప్పారు. పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు. అయిన కానీ ఈ కీచక టీచర్ బుద్ధి మారలేదు. ఇంటికి వచ్చి భార్య నీ పలు మార్లు విచక్షణ రహితంగా కొట్టే వాడు,భార్య తల్లితండ్రులు,బంధువులు ఎంత చెప్పినా పెడ చెవిన పెట్టి ఆ మహిళ దగ్గరికి వెల్లె వాడు, భార్య విజయకు తన జీతం నుండి ఒక రూపాయి కూడా ఇచ్చే వాడు కాదు. ఇద్దరు పిల్లలు డిగ్రీ చదువుతున్నాను వారికి కాలేజీ ఫీజులు కట్టక,ఇంటిలో సరుకులు లేక విజయ ఎన్నో రోజులు పస్తులు పడుకునేది. ఓపిక పట్టిన విజయ సహనం కోల్పోయింది,కడుపు మండింది బంధువులతో కలిసి వెళ్లి భర్తకి,మహిళకు దేహశుద్ధి చేసి పోలీస్ స్టేషన్ లో మళ్ళీ పిర్యాదు చేశారు ఏమి జరుగుతుంది. విజయాకు న్యాయం జరుగుతుందా? లేదా ఎదురు చూడాలి ...

మొదటి అబ్బాయి పేరు :అభిరామ్ వినాయక్(డిగ్రీ మొదటి సంవత్సరం ). రెండొవ అబ్బాయి పేరుఫ వసంత్ వినాయక్(ఇంటర్ మొదటి సంవత్సరం ),.. కిరణ్మయి అనే ఆమె కు ఇదివరకే పెళ్లి అయ్యింది ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు, మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండా, కనీసం బాగోగులు చూసుకోకుండా, వేధింపులకు గురిచేస్తూ, చిత్రహింసలు చేస్తున్నాడు, ఓపిక పట్టిన సమస్య తిరకపోగా పలు మార్లు ప్రాణం తీసి అడ్డుతోగోలించుకుంటా అనీ దాడి చేసాడు, దీనితో విసుగు చెంది, పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ లో పలు సెక్షన్ల కింద కేసు నమోదు అయ్యింది,..... అసలు టీచరేనా.. ఫోర్జరి సంతకాలు, ఫేక్ ఐడి కార్డులు :... ఇతను పనిచేసేది మున్య తండా, లక్ష్మి దేవిపల్లి మండలం,భద్రాద్రి కొత్తగూడెం, కానీ ఆదిలాబాద్ ఇచ్చోడా టీచర్ గా పని చేస్తున్నట్లు డీఈఓ సంతకం తో ఐడి కార్డు, అలాగే ఆదిలాబాద్ లో ఉన్నట్లు ఆధార్ కార్డు మార్చి ఇటు సొంత కుటుంబం ను, అటు ప్రభుత్వం ను మోసం చేస్తున్నట్లు భార్య ఆధారాలతో రోదిస్తుంది,

# రైల్వే అండర్ పాస్ నిర్మాణంపై పాలకుల మీనమేషాలు

**మూడో లైన్ నిర్మాణంతో మసకబారబోనున్న వ్యాపారాలు నిర్మాణం పూర్తయితే రాకపోకలు బందే తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజానీకం....**

.(మధిర ప్రభాతవార్త )






రైల్వే మూడో లైన్ నిర్మాణం పనులు పట్టణ ప్రజల్లో వర్తక వ్యాపార వర్గాల్లో ఆందోళన నింపేదిగా మారింది. పట్టణాన్ని రెండుగా చీలుస్తున్న రైల్వే ట్రాక్ ప్రాంతంలో అండర్ పాస్ నిర్మాణం హామీలు 20 ఏళ్లుగా అడుగు ముందుకు పడకపోవడంతో త్వరలోనే ట్రాక్ నిర్మాణం పూర్తయితే ఇరు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయే పరిస్థితి... ఉమ్మడి రాష్ట్రంలో ఓ వెలుగు వెలిగిన మధిర ప్రాంతం ఆ తరువాత కొనసాగుతున్న పరిస్థితులు తిరోగమన దిశగా అడుగులు పడుతున్నాయని చెప్పవచ్చు. వర్తక వ్యాపార వర్గాలతో విద్యాసంస్థలతో నిత్యం రద్దీగా ఉండే నియోజకవర్గ కేంద్రంలో ప్రస్తుతం సాయంత్రం 8 దాటితే రోడ్లపై మనుషులే కనిపించని పరిస్థితి నెలకొంది... రాజకీయ నాయకుల అనాలోచిత నిర్ణయాలు కొంతమంది వర్తక వ్యాపారుల లోబి వ్యవహారాలు కొద్దిరోజుల్లో పట్టణ కొత్త వ్యాపారాలపై తీవ్రప్రభాతం పరిస్థితులు నెలకొన్నాయి. పట్టణాన్ని మధ్యగా చీల్చుతూ వెళ్లే సౌత్ సెంట్రల్ రైల్వే కారిడార్ తో వన్ టౌన్ టూ టౌన్ గా ఉన్న పట్టణం మధ్య రాకపోకలకు ఆర్ఓబి మాత్రమే ప్రధాన రహదారిగా ఉంది. దీంతో గ్రామాల నుండి వచ్చే ప్రజలు ఇరు ప్రాంతాలలో ఉన్న వర్తక వ్యాపార సముదాయాలకు వెళ్లేందుకు ప్రత్యామ్నాయంగా ఉన్న రైల్వే కాజ్వే (మోరి) నుండి ద్విచక్ర వాహనాలు ద్వారా సాగించడం జరుగుతుంది. కాగా రెండున్నర దశాబ్దాల కాలంగా పట్టణాన్ని విభజించిన రైల్వే కారిడార్ (,గేటు)ప్రాంతంలో అండర్ పాస్ రహదారిని ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు మేధావులు వర్తక వ్యాపార వర్గాలు చేయని ప్రయత్నం లేదు అంటే అతిశయోక్తి కాదేమో. అయినా 15 ఏళ్లుగా అధికారంలో ఉన్న రాష్ట్ర పాలకులు, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ పెద్దలు కనీసం మధిర ప్రాంతానికి ఉన్న అవసరాన్ని గుర్తించకుండా వ్యవహరించడం గమనార్హం. ఈ క్రమంలోనే ప్రస్తుతం ఏడాదిన్నరగా కొనసాగుతున్న మూడో లైన్ నిర్మాణ పనులకు సంబంధించి రైల్వే శాఖ పనులను చేపడుతున్న క్రమంలో కూడా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న రైల్వే శాఖ ద్వారా పనులపై హామీ లిస్తూ వస్తున్న బిజెపికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ ప్రాంతానికి చెంది రాష్ట్ర పార్టీలో కీలక భూమిక పోషిస్తున్న నాయకులు ఈ అంశంపై స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు ఇస్తే కేంద్రం ద్వారా పనులు చేయించేందుకు సిద్ధమంటూ కొత్త రాగాన్ని ఎత్తుకోవడం ఇటీవల ఓ మీడియా ప్రకటనలో వెలుగు చూసిన అంశం. కాగా ప్రస్తుతం మధిర రైల్వే స్టేషన్ కు సమీపంలో మూడో లైన్ నిర్మాణం లో భాగంగా పనులు చకచకా జరుగుతుండగా గేటు ప్రాంతంలో ఇప్పటివరకు కొనసాగిన మార్గాన్ని పూర్తిగా మూసివేసే విధంగా గోడనిర్మాణా న్ని చేపడుతుండడంతో సాధారణ ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఆర్ఓబి మీదుగానే ప్రయాణించేయాల్సిన పరిస్థితి ఏర్పడనున్నదన్న ఆందోళన ప్రజల్లో నెలకొంది. దీనికి తోడు రైల్వే కాజవేగా ఉన్న మోరీ ప్రాంతం నుండి కూడా రాకపోకలను పనుల పేరుతో తాత్కాలికంగా మూసివేయగా, ఇది ఇలాగే కొనసాగుతుందని రైల్వే అధికారుల ద్వారా అనధికారికంగా అందిన సమాచారం. ఈపరిస్థితులతో మూలన పడ్డ వ్యాపారంమూలిగే నక్క మీద తాటికాయ పడ్డ చం దంగా ప్రత్యామ్నాయం లేక వ్యాపారాలు నిర్వహించుకుని జీవన సాగిస్తున్న వర్తక వ్యాపార వర్గాలు చిరు వ్యాపారాలు ఇతర అవసర గృహపకర దుకాణాలను నిర్వహించే కుటుంబాలపై ప్రజల రాకపోకలు లేకపోవడంతో తీవ్ర ప్రభావం పడుతున్నదన్న ఆందోళన నెలకొంది. ప్రధానంగా మధిరకు వ్యాపార కూడలిగా, ప్రభుత్వ కార్యాలయాలకు నెలువుగా ఉన్న టూ టౌన్ ప్రాంతంలో ఇటీవల కాలంలో వ్యాపారాలు నామమాత్రంగా సాగుతుండగా ప్రస్తుతం కొన్ని కొన్ని దుకాణాలలో ఒక్కో రోజు "బోనీ" కూడా కానీ పరిస్థితులు నెలకొన్నాయి అంటే ఈ పరిస్థితులకు కారణం వేరే చెప్పనక్కర్లేదు. సాయంత్రం 8 దాటితే పట్టణంలో కర్ఫ్యూ వాతావరణం పరిస్థితులు కనిపిస్తుండడం మధిర అభివృద్ధికి సంకేతమా తిరోగమనానికి ఉదాహరణ నా అనేది పాలకులు తేల్చుకోవాల్సిన పరిస్థితి... ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలు స్పందించాలిమధిర నియోజకవర్గ కేంద్రంలో మేడిపండు చందంగా మారిన పరిస్థితులపై ఇప్పటికైనా ఈ ప్రాంతానికి చెందిన ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు స్పందించి తక్షణ చర్యలకు పూనుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్ని వర్గాల ప్రజలు కోరుతున్నారు. రైల్వే అండర్ పాస్ రహదారి నిర్మాణం చేపట్టడం ద్వారా పట్టణాన్ని అనుసంధానం చేసే ప్రక్రియ తోపాటు ప్రజల రాకపోకలకు వీలు కలగడం ద్వారా గొలుసుకట్టు వ్యవస్థగా కొనసాగుతున్న వ్యవసాయ వర్తక వ్యాపార రవాణా రంగాల అభివృద్ధితో పాటు పరిస్థితులలో మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజల అభిప్రాయం. ప్రస్తుతం కొనసాగుతున్న మూడో లైన్ నిర్మాణం పూర్తయితే అండర్ పాస్ రహదారి నిర్మాణం పై ఆశలు వదులుకోవాల్సిందే నని ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజలు ఏకతాటి పైకి వచ్చి సమస్యను పరిష్కరించేందుకు కార్యచరణతో అడుగులయ్యాల్సిన అవసరం ఉన్నది.

# జిల్లాలో ఇసుక అక్రమ రవాణా పూర్తిస్థాయి పకడ్బందీ చర్యలు

**రాష్ట్ర జిల్లా సరిహద్దుల్లో ఐదు చెక్ పోస్టులు**
**ప్రభుత్వ నిబంధనల మేరకు నిరంతర పర్యవేక్షణ**
**ప్రధాన నిర్వాహకులపై కేసుల నమోదుకు ఆదేశాలు**
**జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు**

క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

జిల్లాలో అక్రమంగా ఇసుక రవాణా పూర్తిస్థాయి కట్టడకి చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఆదేశించారు , మంగళవారం జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో భూగర్భ జల, మైనింగ్, పోలీస్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా సరిహద్దుల్లో ఐదు చెక్ పోస్టులుఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు, ప్రభుత్వం నిబంధనల మేరకు పక్క ప్రణాళికతో పగడ్బందీగా నిర్దేశించిన ప్రాంతాల్లో నిఘ పెట్టాలన్నారు,ఇసుక అక్రమంగా నిలువ ఉంచిన రవాణా చేసిన తక్షణమే చట్ట ప్రకారం జరిమానాలు విధించాలన్నారు, పరిస్థితులును బట్టి అక్కడకక్కడే కేసులు నమోదు చేసి వాహనాలను జప్తు చేయాలన్నారు, మైనింగ్ శాతాధికారులు పోలీస్ శాఖ సమన్వయంతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించుకొని నిర్దేశించిన ప్రాంతాల్లో చర్యలకు ఉపక్రమించాలన్నారు, ప్రభుత్వ ఆదేశాల పురస్కరించుకొని అనుమతులు ఉన్న ప్రాంతాల్లోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని ఆదేశించారు, జిల్లా వ్యాప్తంగా వాగులు నది పరివాహక ఏరియాల్లో ఇసుక తవ్వకాల ప్రాంతాల్లో గుర్తించి గట్టి నిఘ ఏర్పాటు చేసుకోవాలన్నారు, ప్రధానంగా చెక్ పోస్టుల ద్వారా వాహనాలను నిరోధించడానికి రోజువారి విధులు ఏర్పాటు చేసుకోవాలన్నారు, జీరో బిల్లులు డబుల్ ట్రిప్ ,అదనపు లోడు, నకిలీ బిల్లులు ,తప్పుడు వాహనాల్లో, తప్పుడు పద్ధతులకు, పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించ వద్దన్నారు, రవాణా సందర్భంలో తప్పుడు రవాణా ,గమ్యస్థానం ఉల్లంఘున అక్రమాలపై ,ప్రధాన నిర్వాహకుల పేర్లను తప్పకుండా బయటకు తీసుకురావాలని కోరారు, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన చెక్ పోస్టుల వారి వివరాలను కూడా కమిషనర్ వెల్లడించారు, ఖమ్మం కమీషనర్ పరిధిలో కారేపల్లి, కొత్త లింగాల క్రాస్ రోడ్డు, ముదిగొండ ,వల్లభి, బోన కల్లు,వత్స వాయి, మదిర టౌన్, ఆత్కూరు క్రాస్ రోడ్డు, సత్తుపల్లి టౌన్, గంగారావ్ రింగ్ సెంటర్, లను గుర్తించినట్లు తెలిపారు, ఈ ఐదు చెక్ పోస్టులు వద్ద మైనింగ్ స్టాఫ్ తో పాటు పోలీస్ సిబ్బంది మూడు షిఫ్ట్ పద్ధతుల్లో 24 గంటలు పనిచేస్తాయని కమిషనర్ వివరించారు, ఈ సమావేశంలో జిల్లా మైనింగ్ అధికారి రావూరు సాయినాథ్, అదనపు డీసీపీలు, ఏ నరేష్ కుమార్, జీ ప్రసాద్ రావు, భూగర్భ జల అసిస్టెంట్ అధికారి ఏ రమేష్ పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో మహిళ మృతి

సత్తుపల్లి ఫిబ్రవరి11 ప్రభాతవార్త

విద్యుత్ సాగు గురై ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో మంగళవారం జరిగింది. కూలి పని చేసుకుని జీవిస్తున్న పానేం సరస్వతి(49) హడావుడిగా పనులుకెల్లాలని బట్టలు ఉతికి తీగ మీద ఆరేస్తుండగా ఒక్కసారిగా వైర్ కు విద్యుత్ సరఫరా కావడంతో కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వైద్యం అందిస్తుండగా సరస్వతి మృతి చెందినది. మృతి రాలుకు రెండు నెలల క్రితమే భర్త మృతి చెందాడు. మృతురాలికి సంతానం కుమార్తె,కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

## కారు.మోటార్ సైకిల్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



.(మధిర ప్రభాతవార్త )

బోనకల్ గ్రామానికి చెందిన గుగులోత్ వసంతరావు (బుజ్జి)కి ఆర్ఓబి బ్రిడ్జి మధ్యభాగంలో వైరా నుండి వస్తున్న (బుజ్జీ ) కారు ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి.. చేయి, కాలు విరిగింది. నుదుటున తీవ్ర గాయమైంది. వసంతరావు రావినూతల వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.. కారులో భార్యాభర్తలు ఉన్నారు. ప్రమాదానికి గురైన వసంతరావు ను 108 లో హుటా హుటానా ఖమ్మం ప్రధాని ఆసుపత్రి తరలించారు.

## మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని వినతిపత్రం



వైరా,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:

వైరా మార్కెట్ యార్డ్ నందు జిల్లా అధికారుల సమావేశం ఈ సమావేశాల్లో కాంగ్రేస్ పార్టీ నాయకులు పాల్గొని వైరా మార్కెట్‌యార్డ్ నందు వైరా నియోజకవర్గంలో అధిక శాతం మిర్చి పంటలు సాగు చేసే రైతులే ఎక్కువగా ఉన్నారు. వారు సుదూర ప్రాంతాలకు వెళ్లి గిట్టుబాటు ధర రాక దళారుల చేతిలో మోసపోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. వారికి అందుబాటులో ఉన్న వైరా మార్కెట్‌యార్డ్ నందు మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసేనత రైతులకు లాభదాయకంగా సులభతరంగా ఉంటుందని మార్కెట్‌శాఖ అధికారులకు సిఫార్సు లెటర్‌తో మండల కాంగ్రేస్ పార్టీ అందించారు. వైరా నియోజకవర్గంలో మిర్చి పంట సాగుచేసే రైతుల కష్టాలను సాధక బాధలు వారు పడుతున్న ఇబ్బందులను గ్రహించి ఈనాడు ఎమ్మెల్యే చొరవ తీసుకొని అతి త్వరగా మిర్చి మార్కెట్‌యార్డ్‌ను కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతుల పట్ల అంకితభావంతో పనిచేసుకుంటూ సమావేశానికి హాజరు కాలేకపోయారు. మా ద్వారా అధికారులను కలవమని తెలియజేసి త్వరితగతిన మిర్చి యార్డ్‌లు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి, బోళ్ళ గంగారావు, పాలేటి నర్సింహారావు, పొట్టపల్లి శ్రీను, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రేస్ మాజీ అధ్యక్షులు పమినమ అశోక్, ఫణితి శ్రీను, పల్లపు కొండలు, వీరంశెట్టి సీతారాములు, తుమ్మలపల్లి కృష్ణారావు, పినపాక మాజీ సర్పంచ్ రాజు, వల్లం దాసు తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను కలిసిన మదన్‌లాల్

వైరా,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును హైదరాబాద్‌లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నివాసం నందు వైరా మాజీ శాసనసభ్యులు వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి బానోతు మదన్‌లాల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. హైదరాబాద్‌లో మంగళవారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నివాసం నందు జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా నాయకులతో కలిసి బానోతు మదన్‌లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని అందుకు అందరు సిద్ధంగా ఉండాలని కెటిఆర్ అన్నారు. ఈసందర్భంగా మదన్‌లాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థుల విజయమే ధ్యేయంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కృషి చేస్తామని పార్టీ శ్రేణులు కూడా సిద్ధంగా ఉన్నారని అన్నారు.




## అంగరంగ వైభవంగా శ్రీ భూ సమేత సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

సారపాక, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని తాళ్ల గొమ్మూరు గ్రామంలో వెలసిన శ్రీ భూ సమేత సత్యనారాయణ స్వామి. 29వ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగ జరుగుచున్నాయి. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమములో రెండవ రోజు మంగళవారం శ్రీ భూసమేత సత్యనారాయణ స్వామివారికి ఉదయం 10:00 లకు పసుపు కొట్టుట పెళ్లి కుమారుని చేయ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పాల్గొనేటందుకు చుట్టుపక్కల గ్రామాల నుండే కాకుండా జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు.సాయంత్రం 6 గంటలకు ఎదురుకోల్ల ఉత్సవం (రాయబారోత్సవం) నిర్వహించారు. 12 వ తేదీ బుధవారం. ఉదయం 10 గంటలకు (సంక్షిప్తహోమం)సాయంత్రం 6 గంటలకు. శ్రీ సత్యనారాయణ స్వామి వారికళ్యాణ మహోత్సవం. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 13 వ తేదీ గురువారం. ఉదయం 10 గంటలకు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం ,లక్ష్మీ హోమం, సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారి ఊరేగింపు రథ మహోత్సవం. నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 14 వ తేదీ శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు సుదర్శన హోమం అనంతరం చక్రస్నానం సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం పవళింపు సేవ.. ప్రతినిత్యం భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రాద్రి దేవస్థానంలో వైభవోపేతంగా సహస్త్ర కలశ స్థాపన

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో సహస్త్ర కలశ స్థాపన మహోత్సవం మంగళవారం వైభవోపేతంగా జరిగింది. ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని జరిగే ఈ క్రతువుకు సోమవారం అర్చకస్వాములు అంకురార్పణ చేశారు. ఈ తరుణంలో మంగళవారం సహస్త్ర కలశస్థాపన, కలశ ఆవాహన, అగ్నిప్రతిష్టాపన, సాయంత్రం వాస్తు పూజ ఘనంగా జరిగాయి. అదేవిధంగా బుధవారం కలశాభిషేకంలో భాగంగా 1000 కలశాలతో స్వామి వారికి అభిషేకం, పూర్ణాహుతి, మహా నివేదిన నిర్వహించనున్నారు. అదేవిధంగా సాయంత్రం 5 గంటలకు రామచంద్రస్వామి వారి ఆరాధ్య దైవమైన రంగనాధుడి వార్షిక కళ్యాణం గుట్టపై గల శ్రీరామదాసు ధాన్య మందిరం వద్ద గల రంగనాథ స్వామి వారి ఆలయంలో అత్యంత వైభవంగా జరగనుంది.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో భద్రాద్రి గడ్డపై గులాబీ జెండా ఎగరాలి

**-మానే రామకృష్ణ**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక అంబేద్కర్ సెంటర్లో బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం నాయకుడు మానె రామకృష్ణ మాట్లాడుతూ .. స్థానిక ఎన్నికల్లో గులాబీ సైన్యం సత్తా చాటాలని, భద్రాచలం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు అంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడంలో విఫలమైందని ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలు 6 గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మీద వ్యతిరేకతే బిఆర్ఎస్ గెలుపునకు నాంది పలుకుతుందని అన్నారు. భద్రాచలం మండలంలో ఉన్నటువంటి ప్రధాన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బిఆర్ఎస్ కృషి చేస్తుందని, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే ప్రతి వ్యక్తి కేసీఆర్ అనే భావనతో ప్రజలందరూ ఓట్లు వేసి గెలిపిస్తారని, గులాబీ సైన్యం అంత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లో విస్తృతంగా తీసుకుపోయి కేసీఆర్ పాలనకు, రేవంత్ రెడ్డి పాలనకు తేడా ప్రజలకు స్పష్టంగా వివరించాలని బారాస గెలుపునకు ప్రతీ కార్యకర్త శక్తివంతన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కో.కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, కొల్లం జయ ప్రేమ్ కుమార్, పడిసిరి శ్రీనివాస్,బత్తుల నరసింహులు, గుంజా ఏడుకొండలు, అయినాల రామకృష్ణ, ,ఇమంది నాగేశ్వరరావు,మురాల డానియల్ ప్రదీప్, బద్ధి బాబి, రాఘవ,రవి కిరణ్,గోసుల శ్రీను, గణేష్, సుబ్బారావు, సమర్ కుమార్, పితాని భాను ప్రసాద్, మండల మహిళా నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, ప్రియాంక, రమాదేవి, సలోమి, తదితరులు ఉన్నారు.

## జేఈఈ మెయిన్స్ లో సత్తా చాటిన లిటిల్ ఫ్లవర్స్ బాలికలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఎన్.టి.ఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కళాశాల బాలికలు తమ సత్తా చాటి ఉత్తమ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. ఐఐటీలో ప్రవేశం కోసం జేఈఈ మెయిన్ పరీక్షకు హాజరైన కవురు జాహ్నవి 90.90 శాతం, మహ్మద్ సన తబస్సుమ్ 87.01 శాతం మార్కులు కైవసం చేసుకుని ఐఐటీ సీట్లు సాధించేందుకు మార్గం సుగమం చేసుకున్నారు. జేఈఈ మెయిన్స్ లో చక్కని మార్కులు సాధించిన ఈ విద్యార్థినిలను మంగళవారం కళాశాలలో జరిగిన సమావేశంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి ప్రసాద్ బాబు, డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ మాగంటి రమేష్ బాబు అభినందించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఏటా ఇంటర్ ఫలితాల్లో తమ లిటిల్ ఫ్లవర్స్ బాల బాలికలు తమ అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రస్థాయి ర్యాంకులు కైవసం చేసుకుంటున్నారని, అలాగే జేఈఈ మెయిన్స్ లో కూడా తమ కళాశాల విద్యార్థినిలు దేశస్థాయిలోనే ఉత్తమ మార్కులు కైవసం చేసుకోవడం అభినందనీ యమన్నారు. ఇందుకు తర్ఫీదునిచ్చిన అధ్యాపక బృందాన్ని వారు ఎంతగానో ప్రశంసించారు. కళాశాల మ్యాథ్స్ అధ్యాపకులు బషీరు పాల్గొన్నారు.

## ఐఈడీ పేలి జవాన్‌కు గాయాలు

చర్ల, ప్రభాతవార్త :

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం దంతెవాడ జిల్లాలోని జాగర్గుండ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీఆర్‌పీఎఫ్ 231 బెటాలియన్, భారత వైమానిక దళానికి చెందిన 'ఎఫ్' కంపెనీ కమల్‌పోస్ట్ క్యాంప్ నుండి ప్రాంత ఆధిపత్యం, నక్సలైట్ గస్తీ, చుట్టుపక్కల ప్రాంతంలో శోధన కార్యకలాపాల కోసం బయలుదేరింది. ఆపరేషన్ నుండి తిరిగి వస్తుండగా, భద్రతా దళాలకు హాని కలిగించే ఉద్దేశ్యంతో నక్సలైట్లు అమర్చిన ప్రెజర్ ఐఈడీ పట్టులో చిక్కుకుని సీఆర్‌పీఎఫ్ 231 బెటాలియన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఎం.ఎన్.శుక్లా గాయపడ్డాడు. ఈ తరుణంలో ప్రథమ చికిత్స అనంతరం గాయపడిన సైనికుడిని హెలికాప్టర్ ద్వారా తరలించి, తక్షణ మెరుగైన చికిత్స కోసం రాయ్‌పూర్‌లోని ఉన్నత ఆసుపత్రికి తరలించారు.

## ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను ఉపాధ్యాయులు ఉపయోగించాలి

**-భద్రాచలం మండల విద్యాధికారిని టి.రమ**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం, బూర్గంపాడు మండలాలకు చెందిన గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం పై శిక్షణ కార్యక్రమం స్థానిక కేజీబీవీ పాఠశాలలో నిర్వహించారు. భద్రాచలం మండల విద్యాశాఖ అధికారిణి తోటమల్ల రమ ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు నేర్చుకుని వాటి సహాయంతో విద్యార్థులకు ఆశక్తికరంగా విద్యాబోధన చేస్తూ మంచి విద్యా ఫలాలను సాధించాలని ఆమె కోరారు. తక్కువ సామర్థ్యాలతో విద్యలో వెనుకబడిన పిల్లలకు సహాయపడటంలో ఈ డిజిటల్ విద్యాబోధనను ప్రత్యేకంగా ఉపయోగించాలని అన్నారు ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా సాంకేతిక మెలకువలు నేర్చుకుని బోధనా సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని తెలియజేశారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ లీల ఈ కార్యక్రమంలో హాజరై మాట్లాడుతూ ... పాఠశాలల్లో ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ నాగరాజు, మండల స్థాయి సోషల్ రిసోర్స్ పర్సన్స్ ఎం.సత్యనారాయణ, సుధాకర్ రావు, గణితం రిసోర్స్ పర్సన్స్ బి. భాస్కరరావు ,భౌతికశాస్త్ర రీసెర్చ్ పర్సన్స్ డి.ఎ. రామకృష్ణ, కే. రవీంద్రమ్మ , జీవశాస్త్ర రిసోర్స్ పర్సన్స్ కె. బాలేందర్, జి.వి. రాంప్రసాద్‌లు పాల్గొని ఈ శిక్షణను అందించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ కలయిక

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుమ్ముగూడెం నందు 19971998 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక (సిల్వర్ జూబ్లీ సమావేశం 27 సంవత్సరాలు) మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు పూల బొకేలతో మరియు శాలువాలతో సత్కరించారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు జ్ఞాపకంగా సీల్డ్ లను బహుకరించారు. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు రామారావు, జగపతి బాబు, బ్రాహ్మం, రాంబాబు, రాజేంద్ర ప్రసాద్,రాజ్యలక్ష్మి,పద్మలు పదవ తరగతి ఈ పాఠశాలలోనే విద్యాభ్యాసం పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు అందరూ సమావేశాన్ని ఉద్దేశించారు. పదవ తరగతి చదువుతున్నప్పటి అలనాటి తీపి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తరువాత వారు సాదించిన విజయాలు, ఉన్నత చదువులు, వివిధ రంగాల్లో వారు సాధించిన విజయాలు గురించి మాట్లాడుకున్నారు. సమావేశం అనంతరం అందరు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు పాటలతో, డాన్స్‌లతో అలరించారు. 1998 బ్యాచ్ విద్యార్థులు అందరూ పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సమావేశ నిర్వాహకులు జిలకర వీర రాఘవులు , నంబూరు సురేష్ , బత్తుల శేఖర్ బాబు , నిట్టా అబ్రహం , వాగే గంగరాజు , తెల్లం ధనలక్ష్మి,డి.నాగమణి , మద్ది శ్రీనివాస్ రెడ్డి , రంజిత్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ విధుల పట్ల అవగాహన ఉండాలి

**- అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*

ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న జరుగనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఎన్నికల సిబ్బందికి సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు ఎన్నికల నియమావళిని అనుసరించి, జిల్లా పరిధిలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలకు మొత్తం 74 మందికి ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా పీవోలు, ఏపీవోలను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... అసెంబ్లీ, పార్లమెంటు



ఎన్నికలతో పోలిస్తే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ భిన్నంగా ఉంటుందన్నారు. ఈ నెల 27న ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నంబర్లు అందించి వారితో ఓటింగ్ జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ



బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీవోలు తమ పర్యవేక్షణలోనే ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి వెంకటేశ్వర చారి, ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్,డి ఎల్ ఎం టి పూసపాటి సాయి కృష్ణ, కిరణ్ కుమార్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

-

# మహిళా సమాఖ్య సభ్యులచే వెదురు సాగు..

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన**

**- ప్రతీ జిల్లాలో వెయ్యి మంది చొప్పున ప్రయోగాత్మకంగా సాగు**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*

మన రాష్ట్రంలోని 5 జిల్లాల లో ( భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, అదిలాబాద్, ఆసిఫాబాద్ ) జిల్లాకు వెయ్యి మంది చొప్పున 5000 మంది మహిళా సమాఖ్య సభ్యులచే వెదురు సాగు ప్రయోగాత్మకంగా చేపట్టుటకు గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్ణయించడం జరిగిందని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రెండవ రోజు ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెదురు సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన పాల్గొన్నారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జిల్లాలోని చంద్రుగొండ, ములకలపల్లి మరియు గుండాల మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద తీసుకోవడం జరిగిందని ఈ మండలాల్లోని 1000 మంది మహిళా సమాఖ్య సభ్యులను గుర్తించి వారికి వెదురు సాగు పై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వీరికి ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు సరఫరా మరియు నిర్వహణ కొరకు నిధులు సమకూర్చడం జరుగుతుంది ఆమె తెలిపారు. వెదురు మొక్కలు నాటిన తర్వాత నాలుగు సంవత్సరాలకు దిగుబడి ప్రారంభమవుతుందని, అప్పటి నుండి 80 సంవత్సరముల వరకు ప్రతి సంవత్సరం



వెదురు దిగుబడి అమ్మడం ద్వారా రైతు ఆదాయం గడించవచ్చుని తెలిపారు. ఇందుకు సంబంధించి సర్టిఫికెట్ మరియు మార్కెటింగ్ కు సంబంధించి సెర్ప్ మరియు ఇండస్ట్రీ సంస్థ సాంకేతిక సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ నీలేష్, మూడు మండలాల డీపీఎంలు, ఏపీఎం లు, సీసీలు, ఏపీవోలు, ఎఫ్పిఓలు, బిఓడిలు, ఉద్యానవన శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు, ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ అధికారులు రమ్య, శ్రీకాంత్, సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు జిల్లా యూత్ అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*

బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యంలో ఈ నెల 13వ తేదీ గురువారం ఉదయం 8 నుండి పాల్వంచ శ్రీనివాస కాలనీలో ఉన్న జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్ లో జిల్లా యూత్ అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు. ఈ ఎంపికలు 18 సంవత్సరాల లోపు బాల, బాలికలు లకు 100, 400, 800, 1500 మీటర్లు, 3000, 5000 మీటర్లు, పరుగు పందెం, త్రౌస్ ,జుంప్స్ అంశాలలో పోటిలు నిర్వహిస్తారని, 400 మీటర్లు త్రౌస్ అండ్ జుంప్స్ అండర్ 16 ,18, 20 వారికి ట్రైయాతలాన్ 14 సంవత్సరాల వారికి పోటిలు ఉంటాయని, ఈ పోటిలలో ప్రతిభ చూపినవారిని ఈ నెల 18, 19 తేదీలలో ఉస్మానియా యూనివర్సిటీలో జరుగనున్న రాష్ట్ర పోటీలకు పంపుతామని తెలిపారు. జిల్లా లోని క్రిడాకారులు ఈ నెల 13న ఉదయం 8 గంటలకు అథ్లెటిక్ కోచ్ పి. నాగేందర్ (9963659598)కు రిపోర్టు చేయలని, వివరాలకు అర్గనైజింగ్ సెక్రటరి బి.హనుమంతరావు(7207402792 )ను సంపాదించాలని తెలిపారు

## ఘనంగా ఘంటసాల వర్ధంతి

*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో మంగళవారం గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా ఖాసిం మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు, శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి అధ్యక్షుడు భాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఘంటసాల చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఖాసిం మాట్లాడుతూ... ఘంటసాల వెంకటేశ్వరరావు లేకపోయినా ఆయన పాడిన వెన్నోవేల పాటలు మన ముందు ఇంకా సజీవంగానే మిగిలి ఉన్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖాసిం భాషా, మోలా రహిం, జాని, రసుల్ , మీరా మస్తాన్, సిద్దు తదితరులు పాల్గొన్నారు

## చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడిపై దాడిని ఖండించిన ఎండి ఉస్మాన్ ఖాన్

*ములకలపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*



చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడిపై జరిగిన దాడి అత్యంతహేయమని, రామరాజ్యం ముసుగులో రౌడీ మూకల దాడిని ఖండిస్తున్నట్లు సీనియర్ జర్నలిస్టు ఎండి ఉస్మాన్ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన బాలాజీ టెంబుల్ అతి ప్రసిద్ధమైనదని, ఆలయ అభివృద్ధి కోసం ఎంతో కృషిచేస్తున్న రంగరాజన్ లౌకిక వాది, ప్రజాస్వామ్య వ్యాధి, పరమత సహనం కలిగిన వ్యక్తి అని అన్నారు. అలాంటి వ్యక్తిపై మతోన్మాద మూకలు దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. రంగరాజన్పై దాడికి పాల్పడిన వ్యక్తులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీస్ యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరిస్తుండటం వల్లనే ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని ఆరోపించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## అన్ని ఆస్పత్రులు, డయాగ్నొస్టిక్ సెంటర్లలో ఏకరీతిలో ధరల పట్టిక ఉండాలి



*కొత్తగూడెం, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*

క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్యాక్టు ప్రకారం జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు, దయగ్నొస్టిక్ సెంటర్లలో ల్యాబ్ ఇన్వెస్టిగేషన్ ధరల పట్టిక ఏకరీతిగా ఉండాలని డీఎంహెచ్వో డాక్టర్ భాస్కర్ నాయక్ ఆదేశించారు. ప్రతీ టెస్టు ధరల గురించి చర్చించి ధరలను నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ మైక్రోబయాలజిస్టు డాక్టర్ చంద్రకళ, డాక్టర్ రత్నమణి, బయోకెమిస్ట్ డాక్టర్ తిరుపతి, పాథాలజిస్టు డాక్టర్ ప్రవీణ్కుమార్, ఐఎంఏ ప్రతినిధులు, ల్యాబ్ టెక్నీషియన్ సంఘ ప్రతినిధులు షేక్ సలీమ్ం, వీరభద్రరావు, వెంకటేశ్వర్లు సమక్షంలో ధరలను నిర్ణయించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ మధువరణ్, డిప్యూటీ డెమో ఎండీ ఫైజ్ మొహియుద్దీన్లు పాల్గొన్నారు.

## నేడు ఎన్నికల అధికారులకు శిక్షణ: జెడ్పీ సీఈవో నాగలక్ష్మీ

*కొత్తగూడెం, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*

జిల్లాలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ 2వ సాధారణ ఎన్నికల నిర్వహణ కొరకు ఆర్వో, ఏఆర్వోలను నియమించి వారికి బుధవారం ఉదయం 10 గంటలకు ఐడీవోసీ సమావేశ మందిరములో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గారి పర్యవేక్షణలో శిక్షణా తరగతులు నిర్వహించబడుతాయని జెడ్పీ సీఈవో నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు గాను జడ్పిటిసి స్థానములకు 22 మంది ఆర్వోలు, ఎంపీటీసీ స్థానములకు 80 మంది ఆర్వోలను, 80 మంది ఏఆర్వోలను , 24 మంది ఆర్వో, ఏఆర్వో రిజర్వ్ డు అధికారులుగా నియ మిం చి ఇప్పటికే వారందరికీ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయని తెలిపా రు. వీరికి శిక్షణ ఇచ్చుటకు ఇప్పటికే మాస్టర్ ట్రైనీలు హైదరాబాద్ లోశిక్షణ పొందివచ్చారని,ఆర్వో, ఏఆర్వోగా నియమించబడిన అధికారులు, ఉద్యోగులు అందరూ బుధవారం ఉదయం 10 గంటలకు ఐడీవోసీ సమావేశ మందిరములో శిక్షణా తరగతులకు తప్పకుండా హాజరు కావాలని తెలిపారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో స్వర్ణం, రజితం కైవసం

*రుద్రంపూర్, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*



జాతీయస్థాయి కరాటే పోటీల్లో స్థానిక సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వర్ణం, రజితం పతకాలు కైవసం చేసుకున్నారు. పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న అబ్దుల్ అయాన్ ఈ నెల9న సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, ఎల్బీనగర్ హైదరాబాద్లో నిర్వహించిన పోటీల్లో కటా విభాగంలో రజిత పతకం సాధించాడు. 3వ తరగతి చదువుతున్న జైదీప్ ఈ నెల 9న ఎంఏఆర్ గార్డెన్స్ నర్సంపేట వరంగల్ జిల్లాలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో కటా విభాగంలో స్వర్ణం సాధించాడు. మంగళవారం వీరిని ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## విద్యార్థులు పోటీ పరీక్షల్లో తమ ప్రతిభను చాటాలి



*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*
విద్యార్థులు పోటీ పరీక్షల్లో తమ ప్రతిభని చాటాలని వారిలో ఉన్న సృజనాత్మకత ను వెలికితీసేందుకు, ప్రతిభా పరీక్షలు ఉపయోగపడతాయని, విద్యార్థులు ప్రతిభా పరీక్షలు ద్వారా మానసిక ధైర్యాన్ని పెంచుకుని ఒత్తిడిని తగ్గించుకోవాలని దుర్గరాసి వెంకన్న, వాసిరెడ్డి మురళి, మైనారిటీ నాయకులు రజాక్ పిలుపునిచ్చారు. భద్రాది కొత్తగూడెం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి టాలెంట్ టెస్ట్ పేపర్‌ను దుర్గరాసి వెంకన్న, వాసిరెడ్డి మురళి, రజాక్, ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శెట్టి రాహుల్, దస్రు, గోవింద్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఖయ్యూం, లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... దేశం లో మొట్ట మొదటి విద్యార్థి సంఘం, స్వాతంత్ర పోరాటంలో భరతమాత విముక్తి కోసం బ్రిటిష్ వారిపై అలుపెరుగని పోరాటం చేసి భారత దేశ స్వతంత్రంలో ప్రముఖ పాత్ర పోషించి, ఎందరినో అత్యున్నత మేధావులుగా తీర్చిదిద్దిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారమైద్వేయంగా ఏఐఎస్ఎఫ్ పనిచేస్తుందని అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఏఐఎస్ఎఫ్ చేస్తున్న కృషిని అందరు అభినందించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న పదవ తరగతి విద్యార్దులు ఏఐఎస్ఎఫ్ టేలెంట్ టెస్టులో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో, శ్రీను, అజిత్, రసూల్, వినయ్, నాగరాజు, షాహిద్, రణధీర్, శివ, హేమంత్, తదితరులు పాల్గొన్నారు...

## సింగరేణి భవన్‌లో...సివిల్స్ అభ్యర్థులకు మాక్ ఇంటర్వ్యూలు



*కొత్తగూడెం, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*
ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ మౌఖిక పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థుల కోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పర్యవేక్షణలో మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ ప్రిలిమినరీ పాసైన వారికి లక్ష రూపాయల ప్రోత్సాహం, మెయిన్స్‌లోనూ విజయం సాధించిన వారికి మరో లక్ష రూపాయల ప్రోత్సాహాన్ని అందించిన విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగానే ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మార్గనిర్దేశంలో సీనియర్ అధికారుల నేతృత్వంలో నమూనా మౌఖిక పరీక్షలను నిర్వహిస్తున్నారు. అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు గత 15 రోజుల నుంచి ఆన్లైన్ పద్ధతిలో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారు. వీటిల్లో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, కామారెడ్డి ఎస్పీ సింధూ శర్మ ప్యానెల్ సభ్యులుగా వ్యవహరించారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, తెలంగాణ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్యానెల్‌లో మాక్ ఇంటర్వ్యూలు జరిగాయి. ప్యానెల్ సభ్యులు ఒక్కొక్క అభ్యర్థిని వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగారు. అనంతరం తుది ఇంటర్వ్యూను ఎలా ఎదుర్కోవాలి ? అన్న అంశంపై పలు కీలకమైన సూచనలు చేశారు. ఆత్మ విశ్వాసంతో సిద్ధం కావాలని, సందేహాలను నివృత్తి చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు. అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు రానున్న రోజుల్లో మరిన్ని మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

## పాత పాల్వంచ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం



*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*
పాత పాల్వంచలోని శ్రీఅలివేలుమంగా పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 10వ తేదీ నుండి 13వ తేదీ వరకు జరగనున్నాయి. రెండవరోజు మంగళవారం దేవాలయం ప్రధాన పూజారి కందాల సింహాద్రి, ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల ప్రవేశము, మండపారాధన, గరుడ వాహనము, ధ్వజారోహణము, గరుడ ముద్దా, అగ్ని ప్రతిష్ట, భోగా నివేదన, మహిళలు పసుపు కొట్టుట వంటి పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, నిర్వాహకులు కిలారి సుజాత, కోండం వెంకన్న, గంగుల చంద్రశేఖర్, ముళ్ళపూడి శ్రీకాంత్, విజయలక్ష్మి, సీతక్క, రాఘవమ్మ, లక్ష్మీ, భవాని, జ్యోతి, సత్యవతి, మంగవేణి, జాహ్నవి, కృష్ణవేణి, కమల, రత్నమ్మ, సునీల్, జయ, వనమా రత్నం, మోనిక, రామ, చంద్రకళ, రమాదేవి, కీర్తి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా వాసవీ, వనిత క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక




*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*
వాసవి క్లబ్ జిల్లా నాయకులు చలవాది ప్రకాష్ ఆధ్వర్యంలో పాల్వంచలోని జీఎస్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వాసవి క్లబ్ వనిత వాసవి క్లబ్ కార్యక్రమంలో 2025 సంవత్సరమునకు వాసవి క్లబ్, వనితా వాసవి క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వాసవి క్లబ్ వనిత వాసవి క్లబ్ అధ్యక్షులుగా సంక సర్వేశ్, సంక రమ, కార్యదర్శులుగా దారా శంకర్, దారా మాధవి, ట్రెజరర్స్ నాగమళ్ళ కోటి, దొంతు మోనిక వీరిని వాసవి క్లబ్ రాష్ట్ర జిల్లా నాయకులైన చలవాది ప్రకాష్, పెండ్యాల రోజాలక్ష్మి, తాటికొండ సురేష్, అరంజి మెడికల్ శ్రీనివాస్, ఉప్పల వెంకటేశ్వర్లు, దారం శ్రీనివాసరావు, చవ్వ సంతోష్, బచ్చు మూర్తి, గుబ్బ దుర్గా, వంకదార ఇందిరా వీరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## సివిల్ డిపార్ట్‌మెంట్‌లో సమస్యలపై చర్చ



*రుద్రంపూర్, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*
సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ సివిల్ డిపార్ట్‌మెంట్‌లో రుద్రంపూర్ సివిఇల్ సమస్యలపై, ఇతర మౌలిక సమస్యలపై ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్‌తో సమస్యలపై ఉద్యోగులు వివరించడం జరిగింది. అందరి సమక్షంలో సమస్యలపై ఉద్యోగులు వివరించడం జరిగింది. అందరి సమక్షంలో సమస్యలపై చర్చిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుమార్ స్వామి, కరుణాకర్, భాను కమాన్, మంగ రమేష్ లెనిన్ బాబు, వెంకటేశ్వర్లు, కొమరయ్య, మల్లికార్జున్, శ్రీపాల్‌రెడ్డి, శ్రీనివాస్, దశరథ్ అమర్‌లాల్ పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## ఘనంగా థామస్ అల్వా ఎడిషన్ జయంతి వేడుకలు



*చంద్రుగొండ ప్రభాతవార్త*
మొట్టమొదటిసారి బల్బుని కనుగొన్న శాస్త్రవేత్త థామస్ అలవా ఎడిషన్ జయంతి వేడుకలు చంద్రుగొండ మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం చంద్రుగొం డప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నటువంటి రోగులకు పండ్లు బ్రెడ్ పాలు పంపిణీ అందజేసినారు ఈ సందర్భంగా అధ్యక్షుడు షేక్ ఆసిఫ్ మాట్లాడుతూ ఫిబ్రవరి 11 తారీకు ప్రపంచం మొత్తం వెలుగులతో నిండి ఉంది అంటే అది థామస్ అల్వా ఎడిసన్ చేసినటువంటి ప్రయోగాత్మక పరిశోధనలు అందుకు కారణం కాబట్టి ప్రతి ఒక్కరూ థామస్ అల్వా ఎడిషన్ గురించి తెలుసుకోవాలి భావితరాలకు ఆయన గురించి తెలియజేయాలి అని ఆయన గుర్తు చేసినారు ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు షేక్ నజీర్ వెంకటాచారి కమలాకర్ హబీబ్ కృష్ణ పాల్గొనడం జరిగింది

## రోడ్డుకు విరువైపులా మొక్కలు నాటిన ఫారెస్ట్ అధికారులు



*చంద్రుగొండ ప్రభాతవార్త*
చంద్రుగొండ మండలంలోని రామవరం రేంజ్ పరిధిలో రేంజర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొత్తగూడెం ఎఫ్ డి ఓ కోటేశ్వరరావు చేతుల మీదుగా మంగళవారం సీతాయిగూడెం నుండి అయ్యనపాలెం వరకు రోడ్డుకు ఇరువైపుల ఎవెన్యూ ప్లాంటేషన్ మొక్కలను ప్రారంభించినారు సందర్భంగా నీదీవీ కోటేశ్వరరావు . మాట్లాడుతూ మొక్కలు పెంపకం వలన భావితరాల వారికి ఎంతో ఉపయోగమన్నారు అలానే నాటుతున్న మొక్కలను రక్షించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో రేంజర్ శ్రీనివాసరావు. దిశ। మండల కార్యదర్శి బొర్రా కేశవరావు. పెనగడప, దామరచర్ల సెక్షన్ ఆఫీసర్లు సలూజ, సుక్రూ మరియు బీట్ ఆఫీసర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో గిరిజన విద్యార్థి ప్రతిభ

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*



తాజాగా విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో జిల్లా కేంద్రం సమీపంలోని చుంచుపల్లి మండలం బదావత్ తండాకు చెందిన బదావత్ దశరత్, పద్మ దంపతుల కుమారుడు బదావత్ సాయి ప్రతిభ కనపర్చాడు. ఖమ్మం న్యూ విజన్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్న సాయి జేఈఈ మెయిన్స్ పరిక్ష రాశారు. మొదటి పరీక్షలో 94 పాయింట్లు సాధించిన సాయి రెండో పరీక్షకు అర్హత సాధించాడు. ఏప్రిల్ నెలలో ర్యాంకింగ్ కేటాయించనున్నారు. మే నెలలో జరిగే జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించినందుకు బదావత్ సాయిని పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

# సాగర్ నీటిని నిరంతరాయంగా ఇచ్చి మొక్కజొన్న పంటను కాపాడాలి.సిపిఎం

*బోనకల్. ప్రభాతవార్త,,*

సాగర్ నీటిని నిరంతరాయంగా సరఫరా చేసి మొక్కజొన్న పంటను కాపాడాలని ప్రభుత్వాన్ని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మధిర నియోజకవర్గ మొత్తం సాగరనీటి ఆధారంగానే పంటలు సాగవుతున్నాయి అన్నారు. యాసంగిలో జిల్లాలోని అత్యధికంగా బోనకల్లు మండలంలో మొక్కజొన్న పంటను సాగు చేశారన్నారు. దీంతో పాటు మధిర నియోజకవర్గ వ్యాప్తంగా మొక్కజొన్న పంటను అన్నదాతలు పెద్ద మొత్తంలో సాగు చేశారన్నారు. ప్రస్తుతం అనేక గ్రామాలలో మొక్కజొన్న కంకి వేసే దశలో ఉందన్నారు. కంకి వేసే దశలో సాగునీరు సక్రమంగా అందకపోతే పంట దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మధిర నియోజకవర్గ వ్యాప్తంగా సాగరనీటిని నిరంతరాయంగా సరఫరా చేయాలని వారు కోరారు. బోనకల్ మండలంలో ఇప్పటికే అనేక గ్రామాలలో సాగుచేసిన మొక్కజొన్న పంట సాగర్ నీరు అందక వడబడి పోతుందని, ప్రధానంగా ఆళ్లపాడు, నారాయణపురం, పోలంపల్లి, డబ్బాకుపల్లి, తూటికుంట్ల తదితర మైనర్ల కింద పెద్ద ఎత్తున మొక్కజొన్న పంట వడబడి పోతుందన్నారు. బోనకల్ మండలంలో ప్రధానంగా యాసంగిలో 15,500 ఎకరాలలో మొక్కజొన్న పంటను అన్నదాతలు సాగు చేశారన్నారు. ఒక్కొక్క ఎకరానికి అన్నదాతలు సుమారు 25 వేల నుంచి 30 వేల వరకు పెట్టుబడి పెట్టారన్నారు. పంట అన్ని గ్రామాలలో ప్రస్తుతం ఎంతో బాగుందని, కానీ సాగునీరు అందకపోతే ఆ పంట చేతికొచ్చే పరిస్థితి లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఖమ్మం మార్కెట్ కు పెద్ద ఎత్తున మిర్చి




వస్తుందని, కానీ వ్యాపారులు అధికారులతో కుమ్మక్కై మిర్చిని కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తున్నారని, దీనివల్ల రైతులకు నష్టం జరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఖమ్మం మార్కెట్ కు వచ్చిన మిర్చి మొత్తాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన ప్రతి ప్రభుత్వం తమది రైతుల ప్రభుత్వం అంటూ రైతులనే మోసం చేస్తున్నారని వారు ఘాటుగా విమర్శించారు. ప్రస్తుతం బోనకల్ బ్రాంచ్ కెనాల్ (బి బి సి)కి సాగర్ నీటిని నిలిపివేశారని దీని వలన బోనకల్ మండలంలో మొక్కజొన్న పంట దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. రైతులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే బోనకల్ బ్రాంచ్ కెనాల్ కు నీటిపారుదల శాఖ అధికారులు సాగర్ నీటిని నిలిపివేస్తున్నారని, దీనివల్ల సాగర్ నీటి విషయంపై రైతులలో భయాందోళన నెలకొని ఉందన్నారు. విలేకరుల సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ నాయకులు ఏసుపోగు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారుల పనితీరుపై కలెక్టర్ ఆగ్రహం

## రుణమాఫీ లోపాలను తక్షణమే పరిశీలించండి.

*ముదిగొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 11:*

జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ముదిగొండ మండలం గోకనపల్లి గ్రామంలో మంగళవారం రోజున ఆకస్మికంగా పర్యటించారు. రైతులు మరియు గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గోకినపల్లి గ్రామ పరిధిలోని ఆంధ్రాబ్యాంక్ సొసైటీ పరిధిలో రైతులకు రుణమాఫీ అవ్వలేదని కలెక్టర్‌తో రైతులు చెప్పగా. ఆయన అక్కడే ఉన్న వ్యవసాయ అధికారులను వివరణ అడిగారు. మీ డబ్బులు రాకపోతే ఇలానే ఊరుకుంటారా..? అని మండల వ్యవసాయ అధికారి, ఏఈఓని ముజామిల్ ఖాన్ మందలించారు. ఆ బ్యాంకుకు సంబంధించిన ఆడిట్‌లో లోపాలు ఉండటం వల్ల రాలేదని ఇప్పటికే పలుమార్లు బ్యాంకు దృష్టికి తీసుకెళ్లామని వారు వివరించారు. కలెక్టర్ దానికి బదులిస్తూ ఇప్పటికే ఆ బ్యాంకుకు మనం లిస్టు





పంపించమని చెప్పాము. అయినా ఎందుకు పంపించలేదో కనుక్కోమని తన సిబ్బందిని ఆదేశించారు. మీరు నా దృష్టికి తీసుకురావాల్సింది కదా రుణమాఫీ గురించి మనం రెండుసార్లు కలిసి చర్చించాము. అయినా నాకు ఎందుకు చెప్పలేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ బ్యాంక్ మేనేజర్‌ను బుధవారం రోజున తన కార్యాలయానికి వచ్చి వివరణ ఇవ్వమని ఆదేశించారు. తరువాత వరి పంటను పరిశీలించిన కలెక్టర్ ముజామిల్ ఖాన్ పొలం గట్టుపై నడిచి పంటను పరిశీలించారు. ఆ తర్వాత పక్కనే ఉన్న గుడి ఆవరణలో కూర్చొని రైతులు, గ్రామస్తులతో మాట్లాడి పలు సమస్యలపై చర్చించారు. కొన్ని సమస్యలను తన పీఏకి చెప్పి నోట్ చేసుకోమన్నారు. మరికొన్ని సమస్యలను స్థానిక అధికారులకు చెప్పి వీటిని పరిష్కరించి సంబంధిత ఫైల్ తన వద్దకు తీసుకురావాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా వచ్చి రైతుల సమస్యలను తెలుసుకొని పొలం గట్ల మీద బురదలో నడిచి ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన తీరును చూసి జిల్లా కలెక్టర్ కు పలు రైతు సంఘాలు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీత ఎలిజబెత్, ఏఓ వేణు, ఆర్ఐలు వహీదా, ప్రసన్నకుమార్, ఏఈఓ మోనిక ఇతర అధికారులు రైతులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై జైలు శిక్ష

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామ పంచాయితీలో రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.23,89,570లు దుర్వినియోగంపై 04 జూన్ 2012లో అప్పటి ఎంపీడీవోకు ఈవో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అప్పటి బూర్గం పహాడ్ పోలీస్ స్టేషన్ హౌస్ అధికారి సారపాక గ్రామ పంచాయితీ మాజీ సెక్రటరీ, మాజీ సర్పంచ్‌ల పై సీఆర్పి 96/2012 యూ/ఎస్ 409 ఐపీసీ క్రింద క్రిమినల్ కేసులను నమోదు చేశారు. ఈ కేసులో అప్పటి దర్యాప్తు అధికారి దర్యాప్తు చేసి, ఛార్జ్ షీట్‌ను దాఖలు చేశారు. కేసు విచారణ అనంతరం మంగళవారం భద్రాచలం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఇద్దరి ముద్దయిలపై నేరం నిరూపితమైనందున, సదరు ఇద్దరు ముద్దయిలకు చెరో రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించడంతో పాటు చెరో రూ.5వేల జరిమానా విధించారు. ఈ కేసు విచారణలో ఏపీపీ వై.శ్రీనివాస్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ వి.బాబు, దుర్గారావులు ప్రాసిక్యూషన్‌కు సహకరించారు.

## ఎస్ఐ లక్ష్మయ్య మల్టీ జోన్ ఐజి ఆఫీస్‌కు ఎటాచ్

*చౌటుప్పల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

చౌటుప్పల్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎం.లక్ష్మయ్య విధుల నిర్లక్ష్యం, పలు అవినీతి ఆరోపణలతో మల్టీ జోన్ ఐజి ఆఫీస్‌కు ఎటాచ్ చేస్తూ బదిలీ చేశారు. చౌటుప్పల్‌లో పనిచేసిన లక్ష్మయ్యపై మొదటి నుంచి పలు అవినీతి ఆరోపణలు లేకపోలేదు. ఇటీవల సంస్థాన్‌నారాయణపురంకు బదిలీ చేస్తూ సిపి కార్యాలయం నుంచి ఉత్తర్వులు సైతం వచ్చాయి. తనకున్న రాజకీయ పలుకుబడితో బదిలీని నిలుపేదల చేసి చౌటుప్పల్‌లోనే ఎస్ఐగా పనిచేస్తున్నాడు. ఇటీవల సివిల్ వివాదంలో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసేందుకు ఉన్నతాధికారులు అరెస్టు వారెంట్‌తో సదరు ఎస్ఐని పంపారు. ముందస్తు సమాచారం ఇవ్వడంతోనే ఓ వ్యక్తి తప్పించుకునేందుకు ఎస్ఐ సహకరించారని అప్పట్లో ప్రచారం సాగింది. ఈదే విధంగా దాబాల వద్ద సైతం లంచాకుల పాల్పడుతూ అక్రమ సిట్టింగులకు పాల్పడటంతో పాటు వారికి కొమ్ము కాస్తూ సమాచారం ఇచ్చిన వ్యక్తులపై కేసులు నమోదు చేశారని, ఈ విషయంపై సిపి కార్యాలయానికి సమాచారం అందించడంతో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి మల్టీజోన్-2 ఐజి కార్యాలయానికి బదిలీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## తెలంగాణ పోరాట యోధురాలు సీతమ్మ కుటుంబ సభ్యులకు పరామర్శ



*బోనకల్. ప్రభాతవార్త,,*

మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకురాలు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఏడునూతల సీతమ్మ కుటుంబ సభ్యులను సిపిఎం బృందం మంగళవారం గోవిందాపురం ఎల్ గ్రామంలో పరామర్శించారు. ఏడు నూతల సీతమ్మ గత కొంతకాలంగా ఖమ్మంలోనే ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య సిక్కిం పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందిన సంగతి విదితమే. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు నిరసనగా ప్రజా సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా హైదరాబాదులో మంగళవారం జరిగిన ధర్నా కార్యక్రమంలో సిపిఎం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన సంగతి తెలిసింది. సీతమ్మ మృతి వార్త తెలియగానే సిపిఎం పూర్వ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ గోవిందాపురంలోనే సీతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. సీతమ్మ చిన్న కుమారుడు, ఖమ్మం కోర్టులో ప్రముఖ లాయరు ఏడునూతల శ్రీనివాసరావు మరో కుమారుడు సిపిఎం సీనియర్ నాయకులు ఏడునూతల లక్ష్మణరావు లను పరామర్శించి, సంతాప, సానుభూతి తెలిపారు. వారి వెంట డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు, లక్ష్మీపురం మాజీ ఎంపిటీసీ జొన్నలగడ్డ సునీత, సిపిఎం మండల కమిటీ సభ్యులు పసుపులేటి నరేష్, నాయకులు తమ్మారపు లక్ష్మణ్, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, నల్లమోతు నాగేశ్వరరావు, పసుపులేటి హనుమంతరావు, వల్లంకొండ వెంకటేశ్వర్లు, తమ్మారపు కృష్ణ ఉన్నారు.

## ఘనంగా కోదండరాముని ద్వి దశాబ్ది ఉత్సవం

*బోనకల్. ప్రభాతవార్త :*



రాపల్లి గ్రామంలో కొలువు దీరిన శ్రీ కోదండరామ స్వామి ద్వి దశాబ్ది ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రతిష్ట జరిగి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆలయంలో వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవతలైన ముత్యాలమ్మతల్లి, బొడ్రాయి, దేవాలయ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ ఆంజనేయ స్వామి, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు తెల్లవారు జామునే ప్రారంభమయ్యాయి. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, బంధుమిత్రులు పాల్గొన్నారు. శ్రీ పాండురంగ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం గ్రామ పంచాయితీ కార్యాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన ఏనుగు గాంధీ వితరణ చేయగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డితో పాటు గ్రామ ప్రముఖులు ప్రారంభించారు. రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులు ఐక్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయ పురోభివృద్ధికి గ్రామస్తులు పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులు విరాళాలు అందజేశారు. శ్రీ కోదండ రామాలయ కమిటీ ఛైర్మన్ మందడపు చంద్రశేఖర్రావు, కమిటీ సభ్యులు కార్యక్రమ నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా నిర్వహించారు. ఇటీవల కాలంలో గ్రామంలో ఇంతటి భక్తి కార్యక్రమం జరగకపోవడం విశేషం.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు

## గోపిరెడ్డి రమణారెడ్డి

బూర్గంపహాడ్,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముసలమడుగు పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు పొడియం నరేందర్ కుమార్, గోపిరెడ్డి రమణారెడ్డిలు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చపోవడం, హామీలు నెరవేర్చటం లో విఫలమైందని, కార్యకర్తల ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ చేసిన మోసాలను వివరించాలన్నారు. కళ్యాణి లక్ష్మీతో పాటు తులం బంగారం అని చెప్పారని, 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళలందరికీ నెలకు రూ. 2500భరోసా ఇస్తానన్నారు. రైతులందరికీ రుణమాఫీ అన్నారు. ఈరోజు వరకు రైతు భరోసా లేదు ఇలా చెప్పుకుంటూ పోతే 420 హామీలు చాలా ఉన్నాయన్నారు. ఏ ఒక్కటి సంపూర్ణంగా నిర్వహించకపోగా కల్లబొల్లి కబుర్లు చెప్పి కాలయాపన చేస్తున్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలతో పాటు ప్రతి ఎలక్షన్కు ప్రజలు టిఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారని తెలిపారు. పార్టీ నాయకులు కుర్సం వెంకన్న, గండమల్ల మల్లయ్య, వెంకన్న, ఉసిల్ల నరేష్, కొనకంచి జయరాజ్, జి శ్రీకాంత్, రామారావు, వాసం నాగేశ్వరరావు, ఎస్ నారాయణ, బుచ్చిరాజు, టి బాలరాజు, పాయం రాజు, గుగ్గల నారాయణ, చెరప సత్యనారాయణ, సున్నం లక్ష్మయ్య, చరప తిరుపతయ్య, ఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తజన సముద్రంలా దుమ్ముగూడెం జాతర

**-శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర చివరి రోజు పోటెత్తిన భక్తులు**

**-భారీ భక్తజన సందోహం నడుమ అమ్మవారి గరగల చివరి ఊరేగింపు**

**-అలరించిన పలు విచిత్ర వేషధారణలు, నృత్యాలు, కాళీమాత నృత్యప్రదర్శన**

**-అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త:

ఎటు చూసినా భక్తజన సందోహంతో దుమ్ముగూడెం గ్రామం జన సముద్రంలా మారింది. శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర చివరి రోజు మంగళవారం భక్తులతో దేవాలయ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతరను అంగ రంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. ఈ నెల 23వ తేదీ నుంచి ప్రారంభమైన అమ్మవారి జాతర 9 రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ పూజా కార్యక్రమాలను నిర్వహించి మంగళవారం అమ్మవారి చివరి గరగల ఊరేగింపు కార్యక్రమంతో ముగిసింది. జాతర చివరి రోజు అవ్వడంతో మంగళవారం దేవాలయ ప్రాంతం భక్తులతో కిక్కిరిసింది. అనేక సుదూర ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో



దుమ్ముగూడెం చేరుకుని శ్రీముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. కోరిన కోరికలు తీర్చే తల్లిగా





శ్రీముత్యాలమ్మ వారు ఎంతో పేరు ప్రసిద్ధలు గాంచారు. అమ్మవారి మహిమలు ఉభయ రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాలకు వ్యాపించి భక్తుల కొంగుబంగారంగా అమ్మవారు నిలిచారు. ఉదయం అమ్మవారికి నూతన పట్టువస్త్రాలతో పూలమాలలతో దూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మధ్యాహ్నం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో భారీ సంఖ్యలో భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**-ఊరేగింపు హైలెట్స్ :** శ్రీముత్యాలమ్మ అమ్మవారి ప్రతిరూపాలైన గరగల చివరి ఊరేగింపు కార్యక్రమం సాయంత్రం 5 గంటల నుంచి ప్రారంభమైంది. గరగల ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించేందుకు సాయంత్రం వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. ఈ ఊరేగింపులో విచిత్ర వేషధారణలు, కాళికామాత కళాకారుల నృత్యాలు, భక్తుల పూనకాల నడుమ ఊరేగింపు కార్యక్రమం జనసముద్రంలా మారింది. ప్రత్యేకంగా తయారుచేసిన భాణాసంచా కార్యక్రమాన్ని భక్తులు తిలకించే ఆనందం వ్యక్త పరిచా రు. భక్తులకు ఎటు వంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయ కమిటీ సభ్యు లు, గ్రామ స్తు లు, అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా



ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. దుమ్ముగూడెం పోలీసు ల ఆధ్వర్యం లో ట్రాఫి క్ అంతరాయం కలుగకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

**-జాతర విజయవంతం చేసిన భక్తులకు కృతజ్ఞతలు :** ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే దుమ్ముగూడెం శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతరను విజయవంతం చేసిన భక్తులకు దేవాలయ అధ్యక్షుడు చుక్క గణేష్‌రెడ్డి, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. 23వ జాతర విజయవంతం చేయుటకు దేవాలయ కమిటీ వారికి అన్ని విధాల సహకరించిన రెవెన్యూ శాఖ, పోలీసు శాఖ, పంచాయతీరాజ్‌శాఖ, విద్యుత్ శాఖ, పోస్టల్ శాఖ, ఫారెస్టు శాఖ, వైద్యఆరోగ్యశాఖ, దుమ్ముగూడెం గ్రామపంచాయతీ, వివిధ పార్టీ రాజకీయ పార్టీ నాయకులకు ,వివిధ సంఘాలకు, విలేకర్లలందరికి పేరు పేరునా దేవాలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

# విద్యార్థులను గణితం, ఇంగ్లీష్ సబ్జెక్టులలో నిష్ణాతులను చేయాలి

**-ఉపాధ్యాయులు సులభ పద్దతిలో అర్ధమయ్యేలా భోధించాలి**

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

చర్ల, ప్రభాతవార్త :

గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు గణిత శాస్త్రం, ఇంగ్లీష్ సబ్జెక్టులలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని వారికి సులభ పద్ధతిలో అర్థమయ్యేలా సంబంధిత లెక్కలకు సంబంధించిన సూత్రాలతో పాటు ఇంగ్లీష్ కూడా అర్థమయ్యే రీతిలో బోధిస్తే పాఠ్యాంశాలు విద్యార్థినిలు సులభంగా అవగతం చేసుకుంటారని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం చర్ల మండలంలోని పెద్ద మీడిసి లేరు గిరిజన



సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలను మరియు తరగతి గదులను, పాఠశాలలోని డైనింగ్ హాల్, డార్మెటరీ, వంటశాలను తనిఖీ చేశారు. అనంతరం ఆరవ తరగతి, ఏడవ తరగతి విద్యార్థినిలతో కలిసి వేదిక్ గణితంనకు



సంబంధించిన బోధన తీరును తరగతి గదిలో విద్యార్థినులతో కూర్చొని ఆయన పరిశీలించారు. ఉపాధ్యాయురాలు బోధించిన అంశాన్ని పిల్లల చేత రాయించి దానిలోని సారాంశాన్ని విద్యార్థినిల చేత అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు గణిత శాస్త్రం బోధించేటప్పుడు వారికి సులభమైన పద్ధతిలో అర్థమయ్యే రీతిలో సూత్రాలలోని సారాంశాలను తెలియజేయడానికే వేదిక్ మ్యాథ్స్ ప్రవేశపెట్టడం జరిగిందని, ముఖ్యంగా టేబుల్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గణిత శాస్త్రం అంటే పిల్లలు భయపడకూడదని, బేసిక్స్ పై ఏ పిల్లలైతే వెనుకబడి ఉన్నారో వారికి ఈ యొక్క వేదిక గణితం ద్వారా భయాన్ని పోగొట్టాలని అన్నారు. విద్యార్థినిలు తప్పనిసరిగా గణితము ఇంగ్లీష్ పదాలు అర్థం చేసుకోవడమే కాక చదవాలి రాయగలగాలని అన్నారు. ప్రతిదీ పాఠశాలల్లోనే పిల్లలు అర్థం చేసుకొని నోట్ బుక్ లో రాసుకునే విధంగా చూడాలని కఠినమైన పదాలు ఏమైనా ఉంటే దానికి సంబంధించింది హోంవర్క్ ద్వారా పిల్లలు చేత రాయించుకొని చూడాలని, ఏమాత్రం పొరపాటుగా రాసిన దానికి సంబంధించిన విషయాలు వెంటనే పిల్లలకు తెలియజేయాలని అన్నారు. విద్యార్థినిలు వేదిక్ మ్యాథ్స్ సంబంధించిన ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలను శ్రద్ధగా విని అర్థం కాకపోతే మరలా అడిగి తెలుసుకుని గణితం, ఇంగ్లీష్ సబ్జెక్టులపై సందేహాలను నివృత్తి చేసుకొని పూర్తిస్థాయిలో అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వార్డెన్ ఈశ్వర్, ఉపాధ్యాయులు మురళీకృష్ణ, ఎం చంద్రకళ మరియు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# అనాథ శరణాలయాన్ని సజావుగా నడపండి: జడ్జి భానుమతి

కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:




బూడిదగడ్డ కొత్తగూడెంలో ఉన్న శ్రీ స్నేహలత సంధ్యలత పిల్లల ఆశ్రమాన్ని మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి పిల్లలకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వహకుడు కొమరయ్య ను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వలన తల్లిదండ్రులను కోల్పోయి మరియు పిల్లల సంరక్షణ కష్టంగ ఉండడం వలన వచ్చిన పిల్లలకు సంరక్షణ, విద్య, ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగ తెలిపారు. న్యాయమూర్తి అనాథ శరణాలయం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. అనాథ శరణాలయంను సజావుగా నిర్వహించాలని అన్నారు. అనంతరం రైటర్ బస్తిలో శ్రీ సత్య సాయి అనాథ వృద్ధాశ్రమమున సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.



# విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు

## ఘనంగా సాహితి జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 11, ప్రభాతవార్త




స్థానిక బురాన్ పురంలోని సాహితి జూనియర్ కాలేజి 9వ వార్షికోత్సవం శనివారం ఐ ఎం ఎ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఖమ్మం డి.ఐ.ఇ.ఓ కే.రవిబాబు , డి ఇ సి మెంబెర్ సింహచలం ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ వెంకన్న స్వాగతోపన్యాసంతో విద్యాసంవత్సరంలో సాధించిన ప్రగతి నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.రవిబాబు మాట్లాడుతూ.. విద్యతో పాటు నైతిక విలువలు బోధించాలని, చదువు తో పాటు క్రీడలు, ఇతర రంగాలలో కూడా ప్రావీణ్యం కల్పించి వారిని ఉత్తములుగా తయారు చేయటానికి లెక్చ రర్స్, యాజమాన్యం పాటుపడాలని అన్నారు. సాంకేతిక రంగంలో వస్తున్నా విప్లవత్మాకమైన మార్పులకు అనుగుణముగా అదునాతన పద్ధతులను అవలంభించి విద్యా బుద్దులు నేర్పించాలని సూచించారు. విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిస కావద్దని మంచి భవిష్యత్ ను ఆగం చేసుకోవద్దని, విద్యార్థులందరు ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు కృషి చేయాలనీ, చదువు తో పాటు తమలో దాగి ఉన్న ప్రతిభను చూపాలని తల్లిదండ్రులను మోసం చేయద్దు అని వారి కష్టాలను తీర్చటం కోసం కృషి చేయాలి అని అన్నారు. అనుకున్న లక్ష్యాల సాదన కోసం కృషి చేయాలని మొబైల్ ఫోన్ అనే మహమారి నుండి బయటకు రావాలి అని బండి నడిపేటప్పుడు జాగ్రతలు తీసుకోవాలని కష్టపడి ఇష్టంతో చదవాలని కోరారు .ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అతిథి చేతులమీదుగా మేమెంటో లను బహుకరించటం జరిగింది. కాలేజీలో సీనియర్ వాణిజ్య శాస్త్రం లెక్చరర్ అయిన పద్మారావును అతిదుల చేతులమీదుగా సన్మానించటంజరిగింది. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ నాగేశ్వరరావు, సెక్రటరి కరస్పాండెంట్ శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్ , డైరెక్టర్ కొండె వెంకన్న, డైరెక్టర్ తిరుపతయ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్



## ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్‌జెసి కృష్ణ

ఖమ్మం ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

హైదరాబాద్ లోని శాసనమండలి సభ్యురాలు బి ఆర్ ఎస్ పార్టీ మహిళా నాయకురాలు కవిత ను వారి నివాసంలో ఖమ్మం జిల్లా సీనియర్ పార్టీ నాయకుడు ఆర్.జె.సి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగలన, బీసీ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం చేకూర్చే విధంగా ప్రకటించిన బీసీ కులగలన నివేదికలపై చర్చించారు. బీసీల పక్షాన బిఆర్ఎస్ పార్టీ వ్యహరించనున్న విధానాల గురించి ఇరువురు చర్చించారు.



## కేసీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్జేసి కృష్ణ

ఖమ్మం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఎర్రవెల్లి లోని తన వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ ఎస్ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు గుండాల కృష్ణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కృష్ణ ఈనెల 17వ తారీఖున అది నేత పుట్టినరోజు సందర్భంగా ముందస్తుగా క శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేసీఆర్ ఆర్ జె సి కృష్ణ తో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రభుత్వం నిర్వహించిన బీసీ కులగణన గురించి ఆరా తీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులను అధినేత కేసీఆర్ కు కృష్ణ వివరించారు. ఖమ్మం ప్రజలు ఎదుర్కొన్న మున్నేరు వరద సమస్యను ప్రత్యేకించి ఆరా తీసిన అధినేత కేసీఆర్.. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రిటర్నింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.బీసీల పక్షాన మొండి వైఖరి వహిస్తున్న ప్రభుత్వ విధానంపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలోనే ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమం చేయనున్నట్లు తెలిపారు.

# వాడిన వంట నూనెను బయో డీజిల్‌గా రీసైక్లింగ్‌కు ప్రోత్సహిద్దాం

## ప్రజా ఆరోగ్యం పై దృష్టి సారిద్దాం

## రెస్టారెంట్ల పై అవగాహన

## ఈకోనోవా ఎనర్జీ సదస్సులో

## ఫుడ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్

ఖమ్మం ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :




ప్రజారోగ్యంపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆర్. కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు, మంగళవారం నగరంలోని ప్రముఖ రెస్టారెంట్ల యజమానులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఈకో నోవా ఎనర్జీ నిర్వాహకులు కొండా సాయినాథ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కిరణ్ కుమార్ మాట్లాడుతూ ..వంటనూనెను బయో డీజిల్ గా మార్చటానికి సురక్షితంగా ఉంటుందని, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రారంభించిన రూకో ద్వారా బయో డీజిల్ గా సేకరించడంతోపాటు ఆరోగ్య ప్రమాదాలను తగ్గించవచ్చని క్యాన్సర్ మతిమరుపు వ్యాధులను తగ్గించవచ్చని సూచనలు చేశారు . ఖమ్మం నగరంలోని అన్ని రెస్టారెంట్ల నిర్వాహకులు రోడ్ల వెంబడి రహదారుల వెంట వివిధ వ్యాపారాలు చేసుకొని వినియోగిస్తున్న వాడిన నూనెను వృధాగా పారబోయి వద్దని వివరించారు.ఒకసారి వాడిన నూనెను తిరిగి మరల వంటలకు ఉపయోగించడం వల్ల ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సలహా ఇచ్చారు. ప్రజా ఆరోగ్యమే ధ్యేయంగా రెస్టారెంట్లో వ్యర్థ నూనెను ప్రజల జీవితాలతో చెలగాట మారదమే కాకుండా ఆరోగ్య సైతం దెబ్బతింటాయనీ గుర్తు చేశారు. పర్యావరణ కాలుష్యం ప్రమాదంలో పడకుండా ప్రజల్లో చైతన్య తీసుకురావాల్సిన ఆవశ్యకతను వివరించారు .అతిథులను ఈ సందర్భంగా నిర్వాహకులు కొండా సాయినాథ్ వేదికపై ఆహ్వానించి సన్మానించారు .ఈ సదస్సులో శిక్షణ సేఫ్టీ అధికారి శరత్ కుమార్ పోలాస్ యజమాని పోలా శ్రీనివాసరావు రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు రెస్టారెంట్ యజమానులు నరసింహారావు, సిబ్బంది దీక్షిత్, రవితేజ వర్మ, వివేక్ ప్రీతం, మధు తదితరులు పాల్గొన్నారు

## జె.ఇ.ఇ. మెయిన్స్ మొదటి విడత ఫలితాలలో హార్వెస్ట్ దే జిల్లా అగ్రస్థానం

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



జె.ఇ.ఇ. మెయిన్స్ మొదటి విడత ఫలితాలలో హార్వెస్ట్ జిల్లా అగ్రస్థానం లో నిలిచింది. మెయిన్స్ మొదటి విడత ఫలితాలలో హార్వెస్ట్ విద్యార్థులు అద్భుతంగా రాణించి, జిల్లా అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలియజేశారు. తమ కళాశాల నుండి ప్రస్తుత విద్యాసంవత్సరానికి ఇంజనీరింగ్ విద్యనభ్యసించుటకు జరిగే మెయిన్స్ మొదటి విడత పరీక్షలకు 223 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారన్నారు. వీరిలో సాయిచరణ్ 99,086 పర్సంటైల్ జిల్లా ప్రథమస్థానంలో నిలిచాడని, బి. సిద్ధార్థ్ 99.80 పర్సంటైల్ లో కళాశాల ద్వితీయ స్థానంలో నవనీత్ 90.03 పర్సంటైల్ తో కళాశాల తృతీయ స్థానంలో నిలిచారు. తరువాత స్థానాలలో గౌతమ్ 99:44, నాగయశ్వంత్ 90,06, ఎన్.సి. హెచ్. ఇన్వంత్ 96.56, ప్రేమ్ వర్ధన్ 98.056 శ్రీనివాథ్ 97.77 సంజయ్ 97.06 స్థానాలు సాధించాడన్నారు.ఈ సందర్భంగా హార్వెస్టర్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల ఛైర్మన్ రవి మరుత్ మాట్లాడుతూ... 95 శాతానికి పైగా పర్సంటైల్ 13 మంది విద్యార్థులు, సాధించారన్నారు. అంతేకాకుండా ఫిజిక్స్లో ఇద్దరు కెమిస్ట్రీలో ఒకరు 100కి 100 శాతం ఫలితం సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ పి. రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్ పార్వతి రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ ... మెయిన్స్ రెండవ విడతలో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## 91 లక్షలకు ఐపీ దాఖలు

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త

ఖమ్మం పట్టణం శ్రీనివాస నగర్‌కు చెందిన చింతల రవి కుమార్ రూ. 91,04,593/ రూపాయలకు దివాళా పిటిషన్ దాఖలు చేశాడు. పిర్యాది దారుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవాడు. ఈ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి అధిక వడ్డీలకు అప్పులు చేశాడు. ఫైనాన్స్ సంస్థలు, ప్రైవేట్ వ్యక్తులు, అధిక మొత్తంలో అప్పులు చేశాడు. వ్యాపారంలో తీవ్రంగా నష్టం రావడంతో, రుణదాతల నుంచి వత్తిడి తీవ్రం అయింది. దీంతో 10 మంది రుణదాతలను ప్రతివాదులుగా చేరుస్తూ తన న్యాయవాది ద్వారా సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో దివాళా పిటీషన్ దాఖలు చేశారు. తనను దివాళా దారుగా ప్రకటించమని పిటిషన్‌లో కోర్టును అభ్యర్థించారు.




# ప్రతి ఒక్కరు గెలుపేలక్ష్యంగా పనిచేయాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్‌కాంగ్రెస్ పాత్ర కీలకం
- సోషల్‌మీడియాలో అడ్డగోలు కామెంట్లు చేస్తే సహించేదిలేదు
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11 :*

రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు తెలియజేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్‌కాంగ్రెస్ పాత్ర కీలకమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని హనుమాన్‌ఫంక్షన్‌హాలు నందు నిర్వహించిన



పినపాక నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరు గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. మీ మండలాల్లో మంచి యూత్ నాయకులుగా గుర్తింపు తెచ్చుకోవాలని, కాంగ్రెస్‌పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు. సోషల్‌మీడియాలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, కాంగ్రెస్‌పార్టీపైన ఎవరైనా అడ్డగోలుగా కామెంట్లు చేస్తే సహించేదే లేదన్నారు. తక్షణమే మూకుమ్మడిగా యూత్ కాంగ్రెస్ స్పందించాలన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులకు ఎప్పుడు తన అండ దండలు ఉంటాయని, ఏసమస్య వచ్చినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, సమస్య పరిష్కారం కోసం కృషిచేస్తానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, శ్రీ నీలకంఠేశ్వరస్వామి ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు, సామా శ్రీనివాసరెడ్డి, ఎస్.గణేష్‌రెడ్డి, పోలమూరి రాజు, కమటం నరేష్, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కొర్సా ఆనంద్, రాసమల్ల నాగరాజు, బొలినేని సురేష్, శిరీషారెడ్డి, కరుణ్, వెంకటేష్, రాంగోపాల్, మనోజ్, సతీష్, సాయి, హరీష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీల్డ్ ట్రిప్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11 :*



మణుగూరు టీజీటీడబ్ల్యూయూఆర్‌జేసీ(జీ) విద్యార్థులు మంగళవారం ఫీల్డ్‌ట్రిప్‌లో భాగంగా వరంగల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గల లక్నవరం, రామప్ప టెంపుల్, వరంగల్ జూపార్కు, వరంగల్ మెడికల్ కాజేజీ, కోర్టు, వేయి స్థంబాల గుడి, సైన్స్ సెంటర్‌లను విద్యార్థులు సందర్శించగా అధ్యాపకులు, ఉపాధ్యాయులు పలు చారిత్రిక అంశాలు వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తొలుత విద్యార్థులకు ఫీల్డ్ ట్రిప్‌ల వలన కలిగే ముఖ్యమైన ప్రయోజనాలను విద్యార్థులకు వివరించినట్లు, ఈ క్షేత్ర పర్యటన కోసం ప్రత్యేకంగా 2 బస్సుల్లో 145మంది విద్యార్థులను తీసుకెళ్లినట్లు ప్రిన్సిపాల్ రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల ఓటర్ల జాబితా ప్రదర్శన

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11 :*



జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి అధికారులు ఇప్పటికే స్థానాలవారీగా ఓటర్ల జాబితాను ప్రదర్శించారు. మణుగూరు మండలంలో ఒక జడ్పీటీసీ, 11 ఎంపీటీసీ స్థానాలకు గాను మొత్తం ఓటర్లు 37,229మంది ఉన్నారు. ఇందుకు గాను 60పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. మండలంలోని పగిడేరు(2795), సాంబాయిగూడెం(2460), రామానుజవరం(4237), తోగ్గూడెం(2278), విప్పలసింగారం(3306), సమితిసింగారం-1(3555), సమితిసింగారం-2(3521), సమితిసింగారం-3(4232), కూనవరం-1(3206), కూనవరం-2(3215), కూనవరం-3(3822) మంది ఓటర్ల చొప్పున 37,229మంది ఉన్నారు. మండలంలో పకడ్బందీగా ప్రాదేశిక ఎన్నికలు జరిపేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే మణుగూరు మండల పరిషత్ కార్యాలయంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, 14గ్రామపంచాయతీలలో ఓటర్ల జాబితాను ప్రదర్శించినట్లు మంగళవారం ఎంపీడీవో తేళ్లూరి శ్రీనివాసరావు తెలిపారు. మార్పులుచేర్పుల తర్వాత ఈ నెల 15న తుది జాబితాను ప్రదర్శించనున్నారు.

## కోఆర్డినేషన్ మీటింగ్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11 :*

మణుగూరు తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. మండలంలోని పోలింగ్‌స్టేషన్ల వివరాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తేళ్లూరి శ్రీనివాసరావు, మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఆర్‌ఐ గోపీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని సందర్శించిన సీపీఐ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11 :*



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని మంగళవారం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్పత్రిలో మౌళికవసతుల కొరతను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్యాభ్యాసకు వితరణ

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11 :*



మండల కేంద్రంలోని సంతోష్‌నగర్‌లోగల శ్రీవిద్యాభ్యాస పాఠశాలకు మంగళవారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో పనిచేస్తున్న దాసరి రజిని తన మాతృమూర్తి సరోజిని జ్ఞాపకార్థం 50కేజీల బియ్యం, స్వీట్ పాకెట్లు వితరణగా అందజేశారు. అనంతరం విద్యార్థులకు సహపంక్తి భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగరేణి సేవాసమితి సభ్యులు ఎస్డీ నాసర్ పాషా, పాఠశాల నిర్వాహకులు బి.జగన్మోహన్‌రెడ్డి, పి.కిరణ్, సుహాసి నీదేవి, స్వాతి, చంద్రకళ, రాధా, సుజాత పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తుగా చర్యలు

**డి ఈ జీవన్ కుమార్**

*పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 11*



విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయం తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లుగా విద్యుత్ శాఖ డీఈ జీవన్ కుమార్,ఏఈ వేణుగోపాల్ తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా మంగళవారం మండల పరిధిలో పలు నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు డీఈ తెలిపారు.దుగినేపల్లి, జానంపేట ఏరియాలో ఇప్పటికే పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఇంచార్జి ఏడీఏ ఉమారావు, సబ్ ఇంజనీర్ వీరారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**ఎస్ఐ రాజ్ కుమార్**

*పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 11*



ఆదివాసీ యువత క్రీడలలో రాణించాలని ఇ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ సూచించారు.మండల పరిధిలోని తిర్లాపురం గ్రామాన్ని ఆయన మంగళవారం పర్యటించి స్థానిక యువతకు వాలీబాల్ కిట్లను అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో యువత చదువులతోపాటు క్రీడల్లో సైతం రాణించాలన్నారు. యువతను వారికి నచ్చిన రంగంలో ప్రోత్సహించే నేపథ్యంలో పోలీస్ శాఖ సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు.అసాంఘిక శక్తులకు సహకరించకుండా దూరంగా ఉండాలని కోరారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన డి.ఎస్.పి

*కరకగూడెం, ప్రభాత వార్త:*

మండలం లోని చిరుమల్ల గ్రామంలో నేటి నుంచి జరగనున్న సమ్మక్క, సారలమ్మ జాతర ఏర్పాట్లను మణుగూరు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. డీఎస్పీ మాట్లాడుతూ, జాతరకు వచ్చే భక్తుల కోసం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని జాతర కమిటీ నిర్వాహకులకు సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులకు సమస్యలు ఎదురైతే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. ఈ జాతరకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ చతిస్గడ్ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరు కానున్నారు .మంగళవారం కుంకుమ పూజతో పాటు మండమేలుగుడు కార్యక్రమంలో ప్రారంభమయ్యింది. ఈ నెల 15 వరకు జాతర జరగనున్న నేపథ్యంలో డిఎస్పీ పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, భక్తులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఏడుళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు ,కరకగూడెం ఎస్సై రాజేందర్. ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అడ్రస్ లేని ఫుడ్ ఇన్స్పెక్టర్.. ఎక్స్పైరీ వస్తువులు అంటగడుతున్న వైనం.

## అనారోగ్యం పాలవుతున్న ప్రజలు.

. ఇల్లందు టౌన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

ప్రజల వినియోగిస్తున్న వస్తువుల నాణ్యత ప్రమాణాలపై నిరంతరం నిఘా ఉంచాల్సిన సంబంధిత అధికారి అడ్రస్ ఎక్కడో అర్థం కాని పరిస్థితి.. కనీసం నెలలో ఒకసారైనా షాపులను తనిఖీ చేయాల్సిన అధికారులు అటువైపుగా కన్నెత్తి చూడడం లేదు. దీంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో ప్రజల ప్రాణాల మీదకు వస్తున్నది. కిరాణా షాపులు, సూపర్ మార్కెట్ లు, తినుబండారాల బండ్లు, చిరుధాన్యాలు లతోపాటు రోజు ప్రజలు వినియోగించే పప్పులు ఇలా పలు రకాల వస్తువుల నాణ్యత ప్రమాణాలను కొంతమంది వ్యాపారులు పాటించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనేక రకాల వస్తువులు ఎక్స్పైరీ డేట్ అయిపోయినా కొంతమంది వ్యాపారులు నిత్యం అమ్ముతున్నారు. కొన్ని బేకరీ షాపులు అయితే మరి దారుణం. చిన్నపిల్లలు ఇష్టంగా తినే పఫ్స్, బర్గర్లను వేడి చేసి అమ్ముతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే కాకుండా ఆ షాపుల్లో దొరికే స్వీట్స్, చాక్లెట్ లాంటివి కూడా ఎక్స్పైరీ అయిపోయిన వాటిని అంటగడుతున్నారు. అయితే వస్తువులను అందరికీ అమ్మడం లేదు. కేవలం అమాయకులైన జనాలకు, చదువురాని పల్లెటూరి ప్రజలకు తెలివిగా అమ్ముతూ డబ్బులు దండుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం



చేస్తున్నారు. ఆహార పదార్థాల పట్ల అవగాహన ఉన్నవారు ఎక్స్పైరీ డేట్ గమనించి యజమానిని నిలదీస్తే సారీ, మేము డేట్ చూసుకోలేదు అని వాటిని మార్చి ఇస్తున్న సంఘటనలు ఉన్నాయి. ఒకవేళ వారి సమాధానాలకు తృప్తి చెందకుండా వినియోగదారులు నిలదీస్తే వారిపై దౌర్జన్యం చేస్తూ పోలీస్ కేసులు సైతం పెడుతున్నారు. ఇలాంటి సంఘటనలు పట్టణంలో అనేకసార్లు జరిగినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఎందుకీ నిర్లక్ష్యం.. ప్రజలు నిత్యం తినే ఆహార పదార్థాలు, తినుబండారాలు, చిరుధాన్యాలు, మాంసాహార, బేకరీ వస్తువుల దుకాణాలను తనిఖీ చేయాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎందుకీ నిర్లక్ష్యం వహిస్తున్నారనే ప్రశ్నకు సమాధానం దొరకని స్థితి. నెలవారి మామూలు తీసుకొని జిల్లా కార్యాలయాలకు పరిమితమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోని అధికారులకు నెలవారి జీతాలు ఎందుకు ఇస్తున్నారని ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. కొంత అవగాహన ఉన్న వినియోగదారులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తే తప్పకుండా తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటామని చెప్పడం తప్ప మరేమీ పని జరగడం లేదు. పైగా ఫిర్యాదు వచ్చిన సంబంధిత షాప్ యజమానికి ఫుడ్ సేఫ్టీ అధికారులే ఫోన్ చేసి వివరాలు తెలుసుకొని అంతా నేను చూసుకుంటానని హామీ ఇస్తున్నట్లు సమాచారం. వచ్చిన ఫిర్యాదులపై యజమానులు ఎలా వ్యవహరించాలో కూడ పలు సూచనలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. అధికారుల తీరుతో వినియోగదారుల పరిస్థితి అగమ్య గోచరంగా మారడమే కాకుండా అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. సరిగా సిబ్బంది లేని మూలంగా శాఖ పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పడం కోసం మెరుపు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జరుగుతున్న తతంగంపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పెద్దమ్మ గుడికి విరాళం ఇచ్చిన టిడిపి నేత వంశీ



ఇల్లందు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

పట్టణంలోని చెరువు కట్ట వద్ద ఉన్న పెద్దమ్మతల్లి గుడికి టిడిపి నియోజకవర్గ నాయకులు ముద్రగడ వంశీ 3,016 రూపాయలు విరాళం అందించారు. ఈనెల 17 తేదీన జరుగు మహా అన్న ప్రసాదం కార్యక్రమం సందర్భంగా పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ, మండల ముదిరాజ్ కమిటీ సభ్యులు మంగళవారం టిడిపి కార్యాలయంలో వంశీని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికి సంబంధించిన ఏ కార్యక్రమం జరిగిన తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఆలయ అభివృద్ధికి అందరి సహకారం తీసుకొని భక్తులకు పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రమేష్ బాబు, ఆలయ కమిటీ సభ్యులు మొగిలి, శ్రీను, వెంకటేష్, ప్రవీణ్, జగన్నాథం తదితరులు ఉన్నారు.

## బాలుర హాస్టల్లో వైద్య శిబిరం




టేకులపల్లి, ప్రభాతవార్త:

మంగళవారం టేకులపల్లి లోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్ లో మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ నేతృత్వంలోని వైద్య బృందం వైద్య శిబిరం నిర్వహించి పిల్లలకు చికిత్స అందించడం జరిగింది అనంతరం పిల్లలకు క్షయ కుష్టు వ్యాధులపై చర్మవ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది ఎవరైనా వ్యాధులకు దూరంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ఆరోగ్యకరమని అలాగే పిల్లలు ఆహారం తీసుకునే ముందు మరియు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత విధిగా చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండు పూటలా శుభ్రంగా నోటిని బ్రష్ చేసుకోవాలని అలాగే రెండు పూటలా స్నానం చేయాలని వదులుగా ఉన్న బట్టలు ధరించాలని తడి బట్టలు ఉపయోగించరాదని పరిశుభ్రత లోపించడం వల్ల చర్మ సంబంధితమైన అంటు వ్యాధులు ఒకరి నుంచి ఒకరికి చాలా త్వరగా వ్యాపిస్తాయని తద్వారా నిద్రలేమితో చదువుల్లో ఆటల్లో వెనుకబడె అవకాశం ఉంటుంది కాబట్టి చక్కటి పరిశుభ్రమైన అలవాట్లు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. చర్మ సంబంధితమైన వ్యాధులు ఉన్న పిల్లల బట్టలు డెటాల్ లో ఉతికి బాగా ఎండకు ఎండిన తర్వాతనే ఉపయోగించాలని ఒకరు వాడిన బెడ్ షీట్స్ టవల్స్ బట్టలు ఎట్టి పరిస్థితుల్లో మరొకరు వాడరాదని పిల్లలకు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవీందర్, స్టాఫ్ నర్స్ రేష్మ ,వైద్య సిబ్బంది సులోచన, చంద్రకళ, మజహారి, ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో గిరిజనులకు పది శాతం రిజర్వేషన్ కేటాయించాలి....

టేకులపల్లి, ప్రభాతవార్త:



మంగళవారం టేకులపల్లి మండలం లో జరిగిన మీడియా సమావేశం లో సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కేటాయించే విదంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలనీ సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్ డిమాండ్ చేశారు .స్వతంత్రం వచ్చి దాదాపుగా 80 సంవత్సరాలు అవుతున్న గిరిజన బిడ్డలకు రిజర్వేషన్ విషయం లో అన్యాయం జరుగుతూనే ఉంది అని మండిపడ్డారు తెలంగాణ రాష్టంలో కొత్త జిల్లాలు ఏర్పడి 11 సంవత్సరాలు అవుతున్న రిజర్వేషన్ పక్కడబందిగా అమలు చేయలేదు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులు అత్యధికముగా ఉన్న జిల్లాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసి, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు 10 శాతం రిజర్వేషన్ పూర్తి స్థాయిలో అమలు చేసి గిరిజన లంబాడి బిడ్డలకు న్యాయం చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి కోర్యారు.రాష్టంలో ఉన్నా అన్ని ఏజెన్సీ మండలాలలో జడ్పీటీసి స్థానాలను ఎస్టి రిజర్వ్ చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్ డిమాండ్ చేశారు.రాష్టంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను అన్ని శాఖల్లో పక్కడబందిగా అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.

## అక్షరాస్యతపై ప్రత్యేక శిక్షణ

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

నాబార్డ్ సౌజన్యంతో సంఘాల సభ్యులు, ఎస్జిహెచ్ లీడర్లు, వు పుస్తక నిర్వాహకులకు అక్షరాస్యత పైన గ్రామస్థాయి శిక్షణ అక్షరాస్యతపై గ్రామ స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని ముకుందాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైనాన్షియల్ లిట్రసి కౌన్సిలర్స్ నాగేశ్వరరావు, జగన్ లు మాట్లాడుతూ మెరుగైన ఆర్థిక స్థిరత్వం, సామాజిక భద్రతా పథకాలు ద్వారా భవిష్యత్తు కోసం ప్రణాళిక వేసుకొని మెరుగైన జీవన నాణ్యతను పెంపొందించుటకు దోహద పడతాయని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామస్తులు, ఎస్జిహెచ్, పంచ సూత్రాలు, ఖాతాల డిజిటలైజేషన్, కుటుంబ జీవనోపాదులు ప్రణాళిక, రుణాలు పొందటం సామాజిక భద్రతా పథకాలు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ బీమా యోజన సేర్పు ద్వారా సంఘ సభ్యులకు లోన్, ఇన్సూరెన్స్, ప్రమాద బీమా ఇన్సూరెన్స్ వడ్డీ లేని రుణాలు, మహిళా శక్తి కార్యక్రమాలు, రూపే కార్డుపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వివిధ యాప్స్ ద్వారా సైబర్ క్రైమ్స్ పై అవగాహన, ప్రత్యేక కార్యక్రమాలపై శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపియం దుర్గారావు, సిసి భూలక్ష్మి, మండల సమాఖ్య కార్యదర్శి సౌజన్య, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ ముడిగ కృష్ణకుమారి, నాగమణి, గ్రామ సంఘం అధ్యక్షురాలు మానస, కార్యదర్శి సైదమ్మ, కోశాధికారి ధనలక్ష్మి, వివోఏలు అరుణ, సురేష్, విజయలక్ష్మి, శ్రీలత, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల పట్ల అవగాహన కలిగి ఉండాలి: జడ్జి చంద్రిక రెడ్డి




ఇల్లందు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

మత్తు పదార్థాల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి విద్యార్థులకు సూచించారు. కోర్టు ఏరియాలోని గిరిజన విద్యార్థుల వసతి గృహంలో మంగళవారం జరిగిన న్యాయ చైతన్య సదస్సులో ఆమె మాట్లాడారు. ముఖ్యంగా తెలిసిన వ్యక్తుల ద్వారానే కాకుండా తెలియని వ్యక్తుల ద్వారా కూడా మత్తు పదార్థాలు, అక్రమ రవాణా వలన విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. అపరిచిత వ్యక్తులు ఇచ్చే వస్తువులు, పదార్థాలలో ఏమి ఉన్నాయో పరిశీలించాలన్నారు. అప్పుడే మత్తు పదార్థాల బారిన పడకుండా ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం వంటశాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వర రావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్, న్యాయవాది మోదుగు వీరేంద్రబాబు, వార్డెన్ భరత్ తదితరులు ఉన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15ను జాతీయ సెలవుదినంగా ప్రకటించాలి...




*కామేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*

ఉమ్మడి ఖమ్మం జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి గిరిజన విద్యార్థి సంఘం టీం,ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ధరావత్ గణేష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించాలనే ప్రధాన డిమాండ్‌తో ఛలో న్యూఢిల్లీ జంతర్ మంతర్, మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూర్‌వీర్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15ను జాతీయ సెలవుదినంగా ప్రకటించాలని, సేవాలాల్ మహారాజ్ జయంతి దేశవ్యాప్తంగా జరుపుకోవడానికి రూ.1000కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరారు. ప్రతి నియోజకవర్గంలో సేవాలాల్ మందిరం ఏర్పాటుకు ప్రభుత్వ భూమి 5ఎకరాలు, ప్రతి మండలంలో 2 ఎకరాల చొప్పున సేవాలాల్ మందిరం కోసం రూ.5కోట్లు ప్రభుత్వం కేటాయించాలని, సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని, లక్కీషా బంజారా ప్రతిమను పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ప్రతిష్ఠించాలని కోరారు. బంజారా బిడ్డలు మాట్లాడే గోరుబోలి భాషను భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో చేర్చాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎన్టీ, డిఎన్టీ, విజెఎన్‌టి వివిధ క్యాటరిలో ఉన్న బంజారా బిడ్డలను ఎస్టీ కేటగిరిలో చేర్చాలని, హాతీరాం బావోజి మఠానికి సంబంధించిన ఆస్తులను కాపాడాలని అన్నారు. హాతీరాం బావోజి ట్రస్టు బోర్డును ఏర్పాటు చేయాలని, టీటీడీ బోర్డులో బంజారా బిడ్డలకు అవకాశం ఇవ్వాలన్నారు. జాతీ కోసం, భావి తరాల కోసం, జాతి సాంస్కృతి సాంప్రదాల కోసం కష్టపడే వారు కొందరు మాత్రమే ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయ్, ఎల్‌హెచ్‌పిఎస్ ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జ్ తేజావత్ స్వాతి భాయ్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తేజావత్ రాందాస్ నాయక్, అజ్మీరా మాన్‌సింగ్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం మూడ్ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికతతో విద్యారంగం అభివృద్ధి - ఎంఈవో జుంకీలాల్

*జూలూరుపాడు, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*



సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి విద్యార్థులకు బోధించడం ద్వారా విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని జూలూరుపాడు ఎంఈవో జుంకీలాల్ తెలిపారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానళ్లలో లెర్నిం గ్ మేనేజ్మెంట్ సిస్టం సాఫ్ట్వేర్ వినియోగంపై మండలలోని తెలుగు, హిందీ, ఇంగ్లీష్,గణితం, సైన్స్, సోషల్ ఉపాధ్యాయు లకు సోమవారం నిర్వహించిన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అన్ని పాఠశాలల్లో ।నీశి ప్యానళ్లను ఏర్పాటు చేశామని, వాటిని సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. మండలం ఉపాధ్యాయులందరు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి చెప్పారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా,జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లు సంపత్‌కుమార్, కృష్ణ, చంద్రశేఖర్, పటేల్ రమణమ్మ మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేటలో పర్యటించిన పోలవరం ఎమ్మెల్యే



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*

పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మంగళవారం అశ్వారావుపేటలో పర్యటించారు. అశ్వారావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని ఉమాదేవి అబ్బాయికి ఇటీవల అగ్ని ప్రమాదం కారణంగా శరీర భాగాలు కాలిన విషయాన్ని తెలుసుకున్న పోలవరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. వారికి ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని అన్నారు. ఇదే క్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలోని గుమ్మడవల్లి ప్రాజెక్టు వరద ఉధృతికి కొట్టుకుపోగా లోతట్టు ప్రాంతాల్లో తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. అయితే ఆ ప్రాజెక్టుకు సంబంధించి ఎక్కువ భూభాగం ఎపిలో ఉన్న నేపథ్యంలో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టు అంశంపై ముందుకు రావడం జరిగిందని అన్నారు. ఇదే విషయంపై స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కూడా మాట్లాడటం జరిగిందని అన్నారు. అదే విధంగా పోలవరం ప్రాజెక్టు రానున్న మూడేళ్ళ కాలంలో పూర్తి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోలవరం ఎమ్మెల్యే స్థానిక గిరిజన బిడ్డను పరామర్శించడానికి పేట రావడం ఎంతో సంతోషకరమని అన్నారు. పోలవరం ముంపులో ఉన్న వేలేరుపాడు మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తాను పోలవరం ఎమ్మెల్యేను కోరడం జరిగిందన్నారు. అదే విధంగా పెదవాగు ప్రాజెక్టు విషయంలో కూడా ఇరురాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి రానున్న వర్షాకాలం నాటికి పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డేగల రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేసింది బి ఆర్ఎస్ పార్టీ విలేకరులతో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట



*సత్తుపల్లి ఫిబ్రవరి11 ప్రభాతవార్త*

రాష్ట్రంలో పదేళ్లపాటు పరిపాలన చేసిన బిఆర్ఎస్ పార్టీ పాల కులు మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేశారే తప్ప అభివృద్ధి శూన్యం అని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు ఆ పార్టీ నేతలపై విమర్శలు చేశారు. సత్తుపల్లి పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కొడుకు కేటీఆర్ అల్లుడు హరీష్ రావులు మోసపూరితమైనటువంటి మాటలు చెప్పి ప్రజల్ని మోసం చేశారే తప్పఅభివృద్ధి చేయటంలో శూన్యం అని ఆమె అన్నారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాలు కళ్ళుండి చూడలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆమె అన్నారు. పై బి ఆర్ ఎస్ నాయకుల మోసపూరితమైన మాటలు ప్రజలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద ప్రజలను కోరారు. లగచర్ల సంఘటనలో ఆదివాసీల్ని ఉసిగొల్పి కలెక్టర్ పై దాడి చేయించిన ఘనత వారిదేనని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు గాదే చెన్నారావు తోట సుజలా రాణి రాణి దూదిపాల రాంబాబు తదితరులు ఉన్నారు.




## నేడు విద్యుత్ అంతరాయం

*దమ్మపేట, ఏజెన్సీ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని నాయుడుపేట పరిధిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న 33 కెవి విద్యుత్తు లైను పనులు జరుగుతాయని లింగాలపల్లి,నాయుడుపేట సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 1:00 గంట నుండి సాయంత్రం 6 :00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపియ పడుతుందని ఆ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

## దమ్మపేటలో పర్యటిచిన జిల్లా వైద్యాధికారి



*దమ్మపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలాజీ నాయక్ దమ్మపేటలో మంగళవారం పర్యటించారు. ఈ నేపథ్యంలో దమ్మపేట ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. అదే విధంగా మండలంలో వైద్యశాలలు, రక్త పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఈ తనిఖీల్లో భాగంగా మందలపల్లి క్రాస్‌రోడ్ దగ్గర ఓ మెడికల్ షాప్ నందు ఆర్ఎంపి ప్రాక్టీస్ చేస్తూ హై యాంటిబయోటిక్స్, స్టెరాయిడ్ ఇంజెక్షన్‌లు ఇస్తున్నట్లు గుర్తించిన జిల్లా వైద్యాధికారి అట్టి క్లినిక్‌ను సీజ్ చేశారు. నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్త్ అండ్ ఇమ్యునిజైషన్ అధికారి డాక్టర్ బాలాజీ, మండల వైద్యాధికారి డాక్టర్ మనిదీప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫెర్టిలిటీ పశువైద్య శిబిరాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం సందర్శించారు. ఈ శిబిరంలో పశువులకు వ్యాపించే సీజనల్ వ్యాధులతో పాటు ఎదకురాని పశువులను గుర్తించి టీకాలు అందించి పాలదిగుబడి సాధించడం కోసం ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. అదే విధంగా వైద్యులకు పలు సూచనలు చేశారు. ఇటీవల కోళ్ళకు ప్రాణాంతక వ్యాధులు వచ్చి మృత్యువాత పడుతున్న తరుణంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ వ్యాధిని నిర్మూలించడానికి మందులు అందుబాటులో ఉంచుకొని తగు చర్యలు తీసుకోవాలని అదే విధంగా గ్రామాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు తేజా రాణి, శ్యాంబాబు, ప్రశాంత్, గోపాలమిత్ర సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ:

మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి వచ్చిన వారి నుండి పలు సమస్యలను దరఖాస్తులు తీసుకొని వారి సమస్యలను విన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించే విధంగా ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్‌లు అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ బలోపేతం కోసం పాటుపడిన కార్యకర్తలకు, నాయకులకు సముచిత ప్రాధాన్యత లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# తిరుపతమ్మ దేవాలయంలో ఘనంగా కళ్యాణ మహోత్సవం.

**.అంగరంగ వైభవంగా మాలదారుల ఇరుముడి**
**.భారీగా తరలివచ్చిన భక్తజనం**

కారేపల్లి,ఫిబ్రవరి 11 ప్రభాత వార్త

సింగరేణి మండల పరిధిలోని భీక్యాతండా సమీపంలో గల తిరుపతమ్మ దేవాలయ ప్రాంగణంలో మంగళవారం తిరుపతమ్మగోపయ్య కళ్యాణ మహోత్సవ వేడుకను ఆలయ ధర్మకర్త అజ్మీర కృష్ణహరిప దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతమ్మ మాలాదారుల ఇరుముడి కార్యక్రమంను వైభవంగా ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వామివారి కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ నాయకులు బానోత్ రాంమ్మూర్తి నాయక్, బానోత్ హీరలాల్ నాయక్, గుగులోతు బీముడు, బానోతు రాములు తదితరులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.





# వైభవంగా ముగిసిన వార్షికోత్సవ వేడుకలు

కారేపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవా ర్త

సింగరేణి మండలం కొత్త తండా గ్రామ పంచాయితీ లో ఆంజనేయస్వామి ఆలయం బొడ్రాయి ప్రతిష్టాపన ప్రథమ వార్షికోత్స వాన్ని రెండు రోజులుగా నిర్వహిస్తున్న క్రమంలో గ్రామదేవతలకు మంగళవారం బోనాలు సమర్పించడంతో వేడుకలు ముగిశాయి . సింగరేణి సొసైటీ వైస్ చైర్మన్ మాదారం మాజీ. గ్రామ సర్పంచ్ ధారావత్ మంజులాల్ ఆధ్వర్యంలో తండా గిరిజన ప్రజలంతా మంగళవారం బోనాలతో బొడ్రాయి ముత్యాలమ్మ అమ్మవారి ప్రాంగణానికి తరలివచ్చి బోనాలు సమర్పించారు. గ్రామ ప్రధాన వీధిలో గ్రామదేవతలకు బోనాలు సమర్పించే క్రమంలో జరిగిన ఊరేగింపులో జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాత మధుసూదన్ రావు నేతలు పాల్గొన్నారు. మహిళలు సాంప్రదాయ రీతిలో నృత్యం చేసుకుంటూ అమ్మవారికి బోనాలు సమర్పించారు. కాగా వేదపండితులు సురేష్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య నాభిశిల ప్రథమ వార్షికోత్సవ పూజలు గ్రామస్తులు నిర్వహించారు. గ్రామ దేవత బొడ్రాయి వద్ద గ్రామంలోని గిరిజనులంతా భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేకంగా అభిషేకాలు, సామూహిక కుంకుమార్చన విశేష పూజలు వేద పండితులచే నిర్వహించారు. దేవతను దర్శించుకున్న గిరిజన ప్రజలు పాడిపంటలు, గ్రామాన్ని చల్లగా చూడు తల్లి అని వేడుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముందుగా వేద పండితులు బొడ్రాయి, కుంకుమార్చన విశిష్టతను వివరించారు. గ్రామంలోని మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ అధ్యక్షులు తాత మధుసూదన్ సొసైటీ వైస్ చైర్మన్ ధారావత్ మంగీలాల్ లు మాట్లాడుతూ సకల దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ దేవత ఆశీర్వాదంతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సంవృద్ధిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. సొసైటీ వైస్ చైర్మన్ ధరావత్ మంగీలాల్అచ్చమ్మ దంపతులు ఎమ్మెల్సీ తాత మధు తోపాటు అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తోటకూరి పిచ్చయ్య, ముత్యాల వెంకట అప్పారావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు బానోత్ దేవ్లా నాయక్, అడప పుల్లారావు, ధరావత్ పాండ్యా నాయక్, చాగంటి కోటయ్య, మండిపూడి కోటి, మాజీ ఎంపీటీసీ ధరావత్ అచ్చమ్మ, నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు భూక్య బాలాజీ, అజ్మీర శంకర్, బాదావత్ రాందాస్, తేజావత్ సంతు, బాధావత్ శ్రీను, రమేష్, అజ్మీర సత్రు, మాలోతు మోహన్ తదితరులు పాల్గొన్నారు.




# ఆరు గ్యారంటీల అమలుకై చలో హైదరాబాద్

కారేపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ఈనెల 20వ తేదీన హైదరాబాదులో భారీ ప్రదర్శన బహిరంగ సభకు ప్రజలు హాజరుకావాలని న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాష్ పిలుపునిచ్చారు. సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీలో మంగళవారం న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వై ప్రకాష్ కోయిల శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 వాగ్దానాలను ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావస్తున్న అమలుపరచటంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ కేవలం కొందరికి వర్తించిందని రైతుల ఖాతాలో వేస్తామన్న రైతుబంధు పూర్తిగా అమలు కాలేదన్నారు. పోడు భూములన్నిటికీ పట్టాలు ఏజెన్సీ మండలాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు ప్రతి మహిళా ఖాతాలో 2500 రూపాయలు నిరుద్యోగ భృతి సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ప్రతి నెల 4000 రూపాయల పెన్షన్లు వివిధ రకాల పెన్షన్లు పంటలకు గిట్టుబాటు ధర వ్యవసాయ కూలీలకు ఆటో కార్మికులకు ఏటా 12 వేల రూపాయలు కింటాకు 500 రూపాయల బోనస్ వివిధ రకాల ఆరు గ్యారంటీలు 420 వాగ్దానాలు చేసి అరచేతిలో స్వర్గం చూపించి అన్ని వర్గాల ప్రజలందరినీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో వీరి కపట నీతిని ప్రజలందరూ అర్థం చేసుకొని తగిన విధంగా బుద్ధి చెప్పాలని కోరుతూ వీటి అమలుకై ఈనెల 20 తారీఖున హైదరాబాదులో జరుగు భారీ ప్రదర్శన బహిరంగ సభకు ఇంటికొకరు చొప్పున కదిలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల గ్రామ నాయకులు కావేటి నాగేశ్వరరావు గడ్డం ఎంకన్న కుర్ర శ్రీనివాస్ బి వీరు ఎర్రయ్య నరసింహారావు నరేష్ గోవింద తావూరియా అంజి సతీష్ శివయ్య తదితరులు పాల్గొన్నారు




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయలో ముమ్మరంగా ప్రతిష్టల ఏర్పాట్లు

కారేపల్లి ఫిబ్రవరి11: ప్రభాతవార్త



మండల కేంద్రమైన కారేపల్లిలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో మార్చి రెండవ తేదీన శ్రీ గోవింద మాంబ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహాలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమాలు ఉన్నాయని దేవాలయ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నామని దేవాలయ కమిటీ నిర్వాహకులు తుమ్మోజు రామమూర్తి, వేములూరి కోటచారి తెలిపారు. మంగళవారం స్వామివారి ప్రతిష్టల సందర్భంగా కార్యక్రమాలు పూర్తిచేసేందుకు పలువురు దాతలు ముందుకు వచ్చి వితరణలు చేస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు పట్టణానికి చెందిన ప్రధానోపాధ్యాయులు పూసపాటి వెంకట రమణ కుమార్ కళ్యాణి దంపతులు పదివేల రూపాయలు, అలాగే కామేపల్లి మండలం రామకృష్ణాపురానికి చెందిన పిట్టల సైదులుయశోద దంపతులు పదివేల 16 రూపాయల నగదుతోపాటు ఆవు దూడను దేవాలయం పేరు మీద బహుకరించారు. నవగ్రహాల శిల్పాలకు 25000 అందించిన అనంతోజు లక్ష్మణాచారి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో స్వామి వారి ప్రతిష్టలతో పాటు నవగ్రహాలను ఏర్పాటు చేసేందుకు నవగ్రహాల శిల్పాలు కొనుగోలు చేసేందుకు కారేపల్లికి చెందిన అనంతరాజు లక్ష్మణాచారి లక్ష్మీ దంపతుల తోపాటు వారి చిన్న కుమారుడు తిరుమల ఆచార్యులుశైలజ, గేట్ పోలంపల్లి వాసులు మద్దోజు అశోకాచార్యులు 25 వేల రూపాయల నగదును దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహక కమిటీ సభ్యులు తుమ్మోజు రామ్మూర్తి, వేములూరి కోటా చారి, పోలోజు రామాచారి అద్దంకి వీరభద్రాచారి, వాసు, తిరుమలాచారి ఆచార్యులు పాల్గొన్నారు.

## లక్ష్య సాధనకు క్రమశిక్షణ కలిగి ఉండాలి

కొణిజర్ల ఫిబ్రవరి 11 ప్రభాత వార్త :




మండల పరిధిలో పల్లిపాడు కార్తీక్ విద్యాలయంలో బహుజన అభ్యుదయ సేవా సమితి, మండల అధ్యక్షులు కొమ్ము భద్రయ్య అధ్యక్షతన జరిగిన బాలల హక్కుల అవగాహన సదస్సు లో విద్యార్థినీ, విద్యార్థులకు మానవ హక్కులు చట్టాలపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ కలిగి ఉండడం అలవర్చుకోవాలని అన్నారు. మా పను లు మేము చేసుకుంటూ కొంత సమయాన్ని మానవ హక్కులను ప్రచారం చేయడానికి స్వచ్ఛందంగా పనిచేస్తూ , ఆశా కార్యకర్తలకు డ్వాక్రా మహిళలకు, విద్యార్థులకు, అంగన్వాడీ లకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. విద్యాహక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని బ్యాడ్ టచ్, గుడ్ టచ్ మొదలగు వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆదూరి మణి, బాల్య వివాహాలు, బాలల హక్కులు, డ్రగ్స్, మైనర్ డ్రైవింగ్ పలు చట్టాలను వివరించారు. అనంతరం విద్యాలయం నిర్వాహకులు బహుజన అభ్యుదయ సేవా సమితి, హ్యూమన్ రైట్స్ సొసైటీ చేస్తున్న కార్యక్రమాలను అభినందించి, కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కిష్టారం ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

## శిబిరం వద్ద ప్రజల కు హామీ ఇచ్చిన డాక్టర్ మట్టా

సత్తుపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మండల పరిధిలో కిష్టారం, అంబేద్కర్ కాలనీ,బీసీ కాలనీకి, చెందిన వారు సైలోబంకరు ప్రభావం మూలంగా దుమ్ము ధూళి ఇళ్లల్లోకి చేరి ఇబ్బందులు పడుతున్నామని బంకర్ సమీపంలోని టెంట్ వేసుకొని మహిళలు పురుషులు నిరాహార దీక్షకు పూనుకున్నారు. పై కాలనీవాసుల ప్రధాన డిమాండ్ అయిన శైలబాంకర్ ను తొలగించటమా లేక మాకు పునరావాసం కల్పించటమా అనే నినాదంతోనిరాహార దీక్ష చేపట్టారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ సాలెం రాజు ప్రాజెక్ట్ అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాదు



యం వి నరసింహారావు ఎస్టేట్ అధికారి తావూరియా లో మంగళవారం శిబిరం వద్దకు వచ్చి బాధితు లనువివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితులతో డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ పై కాలనీవాసులు శైలో బంకరో ప్రభావం మూలంగా పడుతున్న ఇబ్బందులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వారికి హామీ ఇచ్చారు. గత పాలకులు తప్పిదాల వల్ల ఊరు పక్కన ఈ బంకర్ ను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు ఇప్పుడు ఇబ్బందులు గురవుతున్నారని డాక్టర్ మట్ట అన్నారు. మీ సమస్యను పరిష్కరించేందుకు నా వంతు సహాయ



సహకారాలు అందిస్తానని శిబిరంలో నిరాహార దీక్ష చేస్తున్న బాధితులకు డాక్టర్ మట్టా దయానందు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. దుమ్ము ధూళితో ఇబ్బంది పడుతున్న అంబేద్కర్ నగర్ కాలనీ బీసీ కాలనీ వాసులు యొక్క సమస్యలను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని సింగరేణి జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు వివరించారు. అంబేద్కర్ నగర్ కాలనీవాసులు బీసీ కాలనీవాసులు వంట వార్పు కార్యక్రమాలు ఇక్కడే చేసుకోనే భోజనం చేయటం జరిగింది.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంగళవారం కల్లూరు మండలంలో పలు కుటుంబాలను పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ లక్కినేని రఘుకు ఇటీవల కంటి శస్త్ర చికిత్స జరగ్గా సండ్ర వారి నివాస గృహానికి వెళ్ళి పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే కల్లూరు పట్టణానికి చెందిన రిటైర్డ్ చౌకిదార్



మహమ్మద్ మౌలానా తనయుడు మజహరుద్దీన్ వివాహం జరగగా వారి నివాస గృహానికి వెళ్ళి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. సంజీవయ్య నగర్, అంబేద్కర్ నగర్‌కు చెందిన పంచాయితీ సెక్రటరి జీనుగు సీతారాములు, ఆర్టిసి రిటైర్డ్ కండక్టర్



మొండ్రు కుటుంబరావు పలు అనారోగ్య కారణాలతో ఇటీవల మృతిచెందగా సండ్ర వారి నివాస గృహానికి వెళ్ళి చిత్రపటాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కోతమిల్లు ఏరియాలో ఇటీవల మృతిచెందిన లస్కర్ షేక్ జానిమియా, రైస్ మిల్ డ్రైవర్ గౌస్‌పాషా, షేక్ బుజ్జన్నల కుటుంబాలను సండ్ర పరామర్శించారు. కప్పలబంధం గ్రామానికి చెందిన కర్నాటి చిన్న హనిమిరెడ్డి, ఎస్సీ కాలనీకు చెందిన ఆదూరి బిక్షాలు ఇటీవల మృతిచెందగా వారి నివాస గృహాలకు వెళ్ళి చిత్రపటాలకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పెదకంటి రామకృష్ణ, సీనియర్ నాయకులు మేకల కృష్ణ, మాజీ మండల కోఆప్షన్ షేక్ కమ్లి, పుసులూరి శ్రీనివాసరావు, మైనార్టి పెద్దలు సయ్యద్ అలీ, నాయకులు పోట్రు కిరణ్, కొరకొప్పు ప్రసాద్, ఉబ్బన వెంకటరత్నం, చారుగుండ్ల సందీప్, ఎఎంసి మాజీ డైరెక్టర్ కట్టా అర్లప్ప, బాణోత్ కృష్ణ, సోషల్ మీడియా ప్రతినిధులు సీహెచ్. కిరణ్, ఇర్ఫాన్, మాజీ జట్పిటిసి జర్పుల లీలావతి, పెద్దబోయిన



నారాయణరావు, ఎస్సీ సెల్ మండల నాయకులు బొక్కా వెంకటేశ్వర్లు, కటికలపూడి కళ్యాణ్ కిషోర్, కర్నాటి సాంబశివారెడ్డి, దార్ల నరసింహారావు,బివి, ఖమ్మంపాటి రమేష్, గుండ్ల కోటేశ్వరరావు, మౌర్య,మోర్తాల పిచ్చిరెడ్డి, మాధవరెడ్డి, ఖమ్మంపాటి బాలస్వామి, మంచాల బుడ్డయ్య,జహీర్, ఫిరోజ్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో బాల భారతి విజయం




తల్లాడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

అక్షర్ నిర్మాణ ఫౌండేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి మహామేధా సాధారణ జ్ఞాన (జికె) పోటీలలో బాల భారతి విద్యాలయం విద్యార్థులు అద్భుత ప్రతభ కనబరచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ఈ పోటీ రవీంద్ర భారతి, హైద్రాబాద్‌లో ఘనంగా జరిగింది. ఎస్. లక్ష్మీ శ్రీజ రాష్ట్ర స్థాయి 1వ ర్యాంక్, సుధా అవినాష్ 2వ ర్యాంక్, సుంకర పూజిత 3వ ర్యాంక్‌సాధించి విద్యాలయానికి గొప్ప గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎంఈఓ దామోదర ప్రసాద్, పాఠశాల సంచాలకులు కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ శ్రావణి, కెఎస్ఎం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, ఇంఛార్జి యాచమనేని శశాంక్ అభినందనలు తెలిపారు.

## మిట్టపల్లిలో వివాహిత మహిళపై దాడి నిందితుడికి పద్నాలుగు రోజుల రిమాండ్

తల్లాడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

ఓ వివాహిత మహిళను బలాత్కారం చేయబోగా వివాహిత మహిళ అడ్డుకోవడంతో కత్తితో దాడి చేసిన సంఘటనపై నిందితుడు ఈలప్రోలు శ్రీనివాసరావును రిమాండ్‌కు తరలించగా న్యాయమూర్తి పద్నాలుగు రోజుల పాటు రిమాండ్ తరలించారు. ఎస్సై బి. కొండలరావు కథనం ప్రకారం.. మిట్టపల్లికి చెందిన ఓ మహిళను అదే గ్రామానికి చెందిన ఈలప్రోలు శ్రీనివాసరావు వేధింపులకు గురిచేయడంతో పాటు మహిళపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడని ఈ మేరకు నిందితునిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సంఘటన గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

## ఘనంగా దీన్ దయాల్ జయంతి

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

రాష్ట్రీయ స్వయం సేవక్ మాజీ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను బిజెపి మండల ఉపాధ్యక్షులు గొల్లూరి యాదగిరి సాగర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమలాలు వేసి నివాళ్లు అర్పించారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## ఆలయ నిర్మాణానికి రూ 2,22 లక్షలు విరాళం ఇచ్చిన దాతలు



సత్తుపల్లి ఫిబ్రవరి 11 ప్రభాత వార్త

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపురి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవం సమయం దగ్గర పడుతున్న కొద్ది దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తున్నారు. దీనిలో భాగంగా గట్టు గూడెం వాస్తవ్యులు కోటగిరి నరసింహారావు భార్య సత్యవతి లుతల్లిదండ్రులు స్వర్గీయ విశ్వనాధరావు లలితాదేవి జ్ఞాపకార్థం లక్ష 11 వేల 116 లు దేవాలయ నిర్మాణ బాధ్యులకు మంగళవారం విరాళంగా అందజేశారు. అలాగే రిటైర్డ్ ఉపాధ్యాయులు వనమా వెంకటేశ్వరరావు భార్య లలిత కుమారి కొత్తగుండ్ల మహేష్ కుమార్ భార్య ప్రసన్న దుర్గ సమయమంతుల హరికృష్ణ భార్య ప్రత్యూష దుర్గ దేవాలయానికి వచ్చివారు మహా ధర్మకర్తలుగా లక్ష 11, వేల 116 లు ధర్మకర్త లకు విరాళంగా అందజేయడం జరిగింది. ముందుకొచ్చి ఆర్థిక సహాయం అందజేసిన పై దాతలను వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని దేవాలయ నిర్మాణ బాధ్యులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ ప్రతిష్ట కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ గ్యాస్ దేవాలయ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి ఆలయ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ లు దాతలకు కృతజ్ఞతలు తెలిపి స్వామి వారి శేష వస్త్రాలతో వారిని సత్కరించడం జరిగింది.

## 5,7,వార్డులలో డ్రైనేజీ పూడికలు... పరిశీలించిన కమిషనర్..



సత్తుపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో పలు వీధుల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో నూతనంగా విధుల్లో చేరిన కమిషనర్ కే. నరసింహ డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేసే పనిలో నడుం బిగించారు. దీనిలో భాగంగా పట్టణంలోని హనుమాన్ నగర్, రాజీవ్ నగర్, వీధులలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ శుభ్రం చేయక పోవటంతో డ్రైన్స్ లో చెత్తాచెదారంతో పాటు మట్టి నిండిపోయి ఉండటంతో ఇళ్లలో వాడుకున్న నీరు అలాగే వర్షపు నీరు సైతం డ్రైన్ లో నిలువ ఉండటం వల్ల ఆ ప్రాంత వాసులకు ఇబ్బందిగా తయారవుతుంది. వీటిని దృష్టిలో పెట్టుకొని కమిషనర్ నరసింహం మంగళవారం ఆయా ప్రాంతాల్లో డ్రైలను శుభ్రం చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బి రాధాకృష్ణ సానిటరీ సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# మిర్చి క్వింటాకు రూ.25వేలు మద్దతు ధర నిర్ణయించాలి

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కొనుగోలు చేయాలి
## ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి
## తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన



వైరా,ఫిబ్రవరి11,ప్రభాతవార్త: మిర్చి క్వింటాకు రూ.25వేలు ధర నిర్ణయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు నా ఫెడ్, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం వైరా సుందరయ్యనగర్‌లో రైతులు మిర్చి రైతులకు ఆదుకోవాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత రెండు సీజన్‌లో మిర్చి ధర పూర్తిస్థాయిలో పతనం కావడంతో రైతులకు గిట్టుబాటు కావడం లేదని అన్నారు. గత సంవత్సరం సీజన్ ప్రారంభంలో రూ.25వేలు ధర ఉంటే నేడు రూ.12వేలు ధరకి పడిపోయింది అన్నారు. మరోవైపు వైరస్, తెగుళ్ళు, నల్లి బారిన పడి దిగుబడి తగ్గిందని అన్నారు. ఇప్పటికే ఖమ్మం జిల్లాలో నలుగురు మిర్చి రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. మిర్చి రైతులను ఆదుకోవాలని, అందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి క్వింటాళ్ళకు రూ.25వేలు ధర నిర్ణయించి నాఫెడ్, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని, ఖమ్మం జిల్లాలో మిర్చి బోర్డు ద్వారా కొనుగోలు చేయాలని, ఖమ్మం జిల్లాలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, మాదినేని రజిని, కురుగుంట్ల శ్రీనివాసరావు, రుద్రాక్ష నరసింహాచారి, బండారుపల్లి వెంకటేశ్వరరావు, యల్లమంచిలి బోగేశ్వరరావు, వడ్లమూడి మధు, అమరనేని కృష్ణ, శ్రీనివాసరావు, పాసంగులపాటి చలపతిరావు, చిట్టోజు నాగేశ్వరరావు, శీలం వీరారెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యతోనే ఉత్తమ భవిష్యత్తు...



కొణిజర్ల ఫిబ్రవరి 11 ప్రభాత వార్త : విద్యార్థులకు ఉత్తమ విద్యాభోదనతోనే ఉన్నత భవిష్యత్తు సాకారమవుతుందని సురక్ష హెల్ప్ లైన్ ట్రస్ట్ డైరెక్టర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలో చిన్నమునగాల ఎంపీపీస్ ఎస్సి ప్రాథమిక పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఐదవ తరగతి గురుకులాల్లో ప్రవేశ పరిక్షకు మెటీరియల్ గైడ్ లను సురక్ష హెల్ప్ లైన్ ట్రస్ట్ అధ్యక్షులు పాపగంటి నాగేశ్వరరావు, పాఠశాల హెచ్ఎం



డి.సత్యవతి, టీచర్ నాగమల్లేశ్వరరావు, గ్రామస్తులుతో కలిసి అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడుకున్న ఉన్నత విద్యాబోధన తోనే ఉన్నత భవిష్యత్తుకు సాకారమవుతుందని, అందుకు ప్రధాన మార్గదర్శకులైన ఉపాధ్యాయుల పాత్ర చాలా ప్రాముఖ్యమైనదని, అందుకు తగిన విదంగా విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యతా ప్రమాణాలతో విద్యను నేర్పి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో చిన్నమునగాల కాంగ్రెస్ నాయకులు పాపగంటి చిన్నబాబు, ఎమ్మార్పీఎస్ కొనిజర్ల మండల అధ్యక్షులు ఇలారపు మురళి, కాంపెల్లి శ్రీను, సురేష్,అశోక్,రమేష్, విద్యార్థులు ఉన్నారు.

## పంటలకు మద్దతు ధర ఇవ్వాలి...

కామేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల నాటి హామీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.6గ్యారంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న నిర్వహించే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంని కోరుతూ మంగళవారం కామేపల్లి మండలం గోవింద్రాలలో ప్రచారం నిర్వహించారు.రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.పంటలకు మద్దతు ధర ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కామేపల్లి సబ్ డివిజన్ నాయకులు ఆంగోత్ లాలు, ఆంగోత్ లక్ష్మి, ఆంగోత్ అరుణ్, వాగ్యా, భీమ్‌సింగ్, రైతులు, రైతు కూలీలు పాల్గొన్నారు.

## లక్కినేనిని పరామర్శించిన తాతా మధు



ఇల్లెందు అర్బన్, ప్రబాతవార్త: ఖమ్మం జిల్లా జైల్ లో ఉన్న టేకులపల్లి బిఆర్ఎస్ నాయకుడు, బేతంపూడి సొసైటీ అధ్యక్షుడు, డిసిసిబి డైరెక్టర్ లక్కినేని సురేందర్ ను మంగళవారం ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు, బిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు దిండిగాల రాజేందర్ లు పరామర్శించారు. అధైర్య పడవద్దని పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెల్లం వేణు, అప్పారావు, మూడు జయరాం, పూల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తలింగాల క్రాస్ రోడ్‌లో పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు



కామేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ఇల్లందు, ఖమ్మం ప్రధాన రహదారిలోని కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్ రోడ్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు.చెక్ పోస్ట్ వద్ద సింగరేణి రూరల్ సీఐ బి.తిరుపతిరెడ్డి, కామేపల్లి ఎస్సై బి.సాయికుమార్ తనిఖీలు నిర్వహించారు.ప్రధానంగా బిల్లులు, ఆధారాలను పరిశీలించారు.గత 2రోజుల క్రితం సరైన పత్రాలు, బిల్లులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న 3లారీలను ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకొని వారిపై కేసు నమోదు చేశారు.చెక్‌పోస్ట్ వద్ద సీఐ, ఎస్సై, పోలీసులు చేస్తున్న తనిఖీ ప్రక్రియను ఖమ్మం డీసీపీ (లా అండ్ ఆర్డర్) ప్రసాద్‌రావు పర్యవేక్షించారు.అక్రమ ఇసుక రవాణాను పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నియంత్రించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా తనిఖీలను కూడా ముమ్మరం చేసినట్లు తెలిపారు.సరైన బిల్లులు, ఆధారాలు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీసీపీ ప్రసాదరావు హెచ్చరించారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## బాలవెలుగు విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



నేలకొండపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: నేలకొండపల్లి పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ చిన్న కుమార్తె సాయి నర్మద జన్మదినోత్సవంను పురస్కరించుకుని స్దానిక బాలవెలుగు పాఠశాల విద్యార్దులకు మంగళవారం సిపిఎం నాయకులు నోటు పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, నాయకులు కొత్త రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ ధీన్‌దయాళ్ వర్ధంతి వేడుకలు



నేలకొండపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: ఏకాత్మతా మానవతావాది పండిట్ ధీన్‌దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం నేలకొండపల్లి నందు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ ధీన్‌దయాళ్ చిత్రపటంకు నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిజేపి నాయకులు సయ్యద్ మొహినుద్దీన్, కొండ హర్ష, అల్లు కృష్ణారావు, కందరబోయిన గోపి, తుపాకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి కృష్ణారావు కు అరుదైన గుర్తింపు...
## ఈ నెల 16న ఘన సత్కారం



కామేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: ప్రముఖ విద్యావేత్త, సంఘ సేవకుడు తాళ్ళూరి పంచాక్షరయ్య 93వ,జన్మదినం సందర్భంగా 101 మంది కవి, పండితులకు ఈ నెల 16న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాకలో తాళ్ళూరి పంచాక్షరయ్య ట్రస్టు వారిచే సత్కార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కామేపల్లి పీహెచ్‌సీలో 104 ఫార్మసిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న కొత్తపల్లి కృష్ణారావు ఈ సత్కారానికి ఎంపిక కావడం జరిగింది.కొత్తపల్లి ఎంపిక కావడంతో వైద్యాధికారి డా॥ ఎన్.చందన, సిహెచ్‌వో సుధారాణి, సూపర్‌వైజర్ రాధాకృష్ణ,హెచ్‌ఈవో వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్స్ పుష్పలత, ఫార్మాసిస్ట్ సిరాజ్, సిబ్బంది సుమిత్ర, 104 డ్రైవర్ ధనుంజ కృష్ణారావుని అభినందించారు.

# బర్డ్ ఫ్లూ కలకలం

## మధిర సెగ్మెంట్లో చికెన్ అమ్మకాలపై అప్రమత్తం

మధిర ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

దేశంలోని పలు రాష్ట్రాలతో పాటు సరిహద్దు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్లో కోళ్లకు బర్డ్ ఫ్లూ వైరస్ సోకినట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో మధిర నియోజకవర్గ పరిధిలో ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలోని సరిహద్దు జిల్లాల నుండి నియోజకవర్గ పరిధిలోని నలుమూలలకు కోళ్ల సరఫరా కొనసాగుతుండడం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. మధిర నియోజకవర్గంలో ఎక్కడ కోళ్ల ఫారాలు లేకపోవడంతో పాటు ఈ ప్రాంతాలలో ఉన్న చికెన్ సెంటర్లు రెస్టారెంట్లు హోటల్ లలో వినియోగిస్తున్న కోడి మాంసం ప్రధానంగా ఆంధ్ర ప్రాంతాల నుండి రావడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం హెచ్చరికల నేపథ్యంలో ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని పశుసంవర్ధక శాఖ, మున్సిపల్ పంచాయతీరాజ్ పోలీస్ యంత్రంగానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో పాటు నిల్వ ఉంచిన కోళ్ల చికెన్ సెంటర్లు హోటలలో ఉన్న చికెన్ నిలువలను తక్షణమే అధికారులతో కలిసి పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ తనిఖీలలో పోలీస్ శాఖను సమన్వయం చేసుకోవాలని ఆదేశాలు ఇచ్చింది. ఇదిలా ఉండగా, మంగళవారం మధ్యాహ్నం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ఉపయోగ గోదావరి జిల్లాలో సరిహద్దు జిల్లాల్లో బర్డ్ ఫ్లూ సో కి కోళ్ల ఫారాలలో కోళ్లు మృత్యువాత పడుతూ ఉండడం తో అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలకు ఉపక్రమించింది. గుర్తించిన ప్రాంతాలలో వాహనాల రాకపోకలను కిలోమీటర్ పరిధిలో నిలువరించడమే కాకుండా, కోళ్ల ఫారాల వద్ద నిర్మూలన చర్యలను చేపట్టడంతో సరిహద్దు ప్రాంతంగా ఉన్న మధిర నియోజకవర్గంలో బర్డ్ ఫ్లూ పై ఆందోళన నెలకొంది. కోళ్లకు వైరస్ సోకుతూ ఉందని గడిచిన నాలుగైదు రోజులుగా విస్తృత ప్రచారం జరుగుతున్న మధిర ప్రాంతంలో చికెన్ విక్రయిదారులు ఎటువంటి ముందస్తు చర్యలు చేపట్టకపోగా అధిక ధరలకు విక్రయాలు సొమ్ము చేసుకోవడం గమనార్హం. ప్రస్తుతం నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి చికెన్ విక్రయాలపై దృష్టి సారించి నిలువరించే చర్యలను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కాగా ప్రజలు కూడా కొద్ది రోజులపాటు చికెన్ కొనుగోలు చేయరాదని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయి నిర్ణయాలు ప్రకటించే వరకు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నదని అధికారులు కోరుతున్నారు.

# జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో న్యూ విజన్ విజయ కేతనం

## 99.87 పర్సంటేలతో న్యూ విజన్ ప్రథమ స్థానం

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

జెఇఇ మెయిన్స్ తొలి విడత ఫలితాలలో 99.87 పర్సంటేలతో న్యూ విజన్ జయకేతనం మంగళవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ తొలి విడత పరీక్షల్లో 2025 ఫలితాలలో నగరంలోని న్యూ విజన్ కళాశాల విద్యార్థి అజ్మీర రోషిక్ మణిదీప్ 99.89 పర్సెంట్ తో మరోసారి జయకేతనం ఎగరవేసిందని న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ జీకే ప్రసాద్ తెలిపారు. న్యూ విజన్ విద్యార్థులు సాధించిన ఘనవిజయం కళాశాల నుండి 99 20 మంది విద్యార్థులు , ఫిజిక్స్ సబ్జెక్టులో 100కు 100 పర్సెంట్ న్యూ విజన్ జూనియర్ కళాశాల సాధించిందని ఈ సందర్భంగా తెలిపారు జాతీయస్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన జేఈఈ ప్రధాన పరీక్ష ఫలితాలలో అజ్మీరా రోషిక్ మణిదీప్ 99.89 ప్రీ ప్రణవ్



99.87 స్వర్ణమణిస్విక్ 199.69 రోషన్ శ్రీ హరి మండల 99.27 రమా కౌశిక్ 99.64 డి అనన్య 99.62 . జి కార్తిక్ సాయి 9.50 రఘు షణ్ముఖ ప్రియా 99.27 వి బృహస్పేన 99.23 కే మధురహాసిని 99.12 ఆర్ 99 11 ఈ బ్రాహ్మణి 19.03 జవేర్ మహేష్ ఎం భార్గవ్ సాయి 98.79 ఎం చరణ్ వెంకట్ 98.76 సిహెచ్ సాయి కృష్ణ 98.67 వంటి మరెన్నో ఉత్తమ పర్సెంటేజ్ సాధించారని తెలిపారు రాబోయే ఏప్రిల్ మే నెలలో జరగబోయే జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ , నీట్ పరీక్షలో కూడా తమ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ పర్సంటేజ్ సాధించిన విద్యార్థులను న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ జీకే ప్రసాద్ ,అకాడమిక్ డైరెక్టర్ సి హెచ్ కార్తిక్, సిహెచ్ గోపీచంద్ కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాస్ అధ్యాపక బృందం పాల్గొని అభినందించారు

# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీ చైతన్య అగ్రగామి

## ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించిన మల్లంపాటి శ్రీధర్ శ్రీవిద్య

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 11 ప్రభాత వార్త:

జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష జేఈఈ మెయిన్స్ మొదటి విడత ఫలితాల్లో ఖమ్మంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల అగ్రగామిగా నిలిచింది. ఈ పరీక్షా ఫలితాలలో శ్రీచైతన్య, ఖమ్మం విద్యార్థులు 10లోపు 100లోపు ఉత్తమ ఫలితాలు సాధించారు. వి. కుషల్ 99.96, వై. నిశాంత్ 99.85, హెచ్.. జస్వంత్ రామ్ 99.53, వి ప్రణతి 99.44, జోష్నవ్ కుమార్ 99.29, బి ఈశ్వర్ గుప్తా 99.13, బి .భరత్ 99.02, జె వెంకటేశ్వర్లు 98.58, ది మైశేష్ 98.50, ఐ .అను 98.49, పి. స్మైల్ లిక రెడ్డి 98.39, ఎ. సాయి తేజ 98.32, యు. వశి ష్ట 98.15 పర్సంటేజ్ సాధించి విజయదుందుభి మ్రోగించారు. ఈ సందర్భంగా తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్



మాట్లాడుతూ... మారుతున్న పరీక్షా విదానలకు అనుగుణంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీసె తులనాత్మక విద్యాప్రణాళికతో పాటు రాష్ట్రంలోనే బెస్ట్ అధ్యాపక బృందం విద్యాబోధనను అందిస్తూ వస్తుంది అన్నారు. నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉంచుతూ వారి విద్యాభ్యాసం ను ఎప్పటికప్పుడు సమిక్షించడం వల్లనే తమ విద్యార్థులు అత్యుత్తమ వర్సంటైల్ సునాయాసంగా సాధించగలిగారని తెలిపారు. విద్యార్థులకు ప్రతీ పరీక్షలో వచ్చిన మార్కులను, వారి ప్రగతిని నిరంతరం సమీక్షించడం వల్లనే ఈ విజయాలు సాధ్యపడ్డాయని తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య తెలిపారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, అకడమిక్ డైరెక్టస్ బి. సాయిగీతిక, డి.జి.యమ్ సి.హెచ్. చేతన్ మాథుర్, అకడమిక్ డీన్స్ ఎన్.ఆర్.యస్.డి వర్మ,జె. జై కృష్ణ, ఎ.జి.యం.లు సి.హెచ్. బ్రహ్మం, జి. ప్రకాష్, జి. గోపాలక్రిష్ణ, ప్రిన్సిపాల్స్ అధ్యాపక బృందం అభినందనలు తెలియజేసారు.

# అంగరంగ వైభవంగా శ్రీ భూ సమేత సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

బూర్గం పహాడ్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని తాళ్ల గొమ్మూరు గ్రామంలో వెలసిన శ్రీ భూ సమేత సత్యనారాయణ స్వామి. 29వ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగ జరుగుచున్నాయి. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమములో రెండవ రోజు మంగళవారం శ్రీ భూసమేత సత్యనారాయణ స్వామివారికి ఉదయం 10:00 లకు పసుపు కొట్టుట పెళ్లి కుమారుని చేయ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పాల్గొనేటందుకు చుట్టుపక్కల గ్రామాల నుండే కాకుండా జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు. సాయంత్రం 6 గంటలకు ఎదురుకోల్ల ఉత్సవం (రాయబారోత్సవం) నిర్వహించారు. 12 వ తేదీ బుధవారం. ఉదయం 10 గంటలకు (సంక్షిప్తహోమం)సాయంత్రం 6 గంటలకు. శ్రీ సత్యనారాయణ స్వామి వారికళ్యాణ మహోత్సవం. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 13 వ తేదీ గురువారం. ఉదయం 10 గంటలకు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం ,లక్ష్మీ హోమం, సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారి ఊరేగింపు రథ మహోత్సవం. నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 14 వ తేదీ శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు సుదర్శన హోమం అనంతరం చక్రస్నానం సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం పవళింపు సేవ.. ప్రతినిత్యం భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జెఇఇ మెయిన్ ఫలితాల్లో కృష్ణవేణి ప్రభంజనం

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన యార్లగడ్డ వెంకటేశ్వర రావు

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:



మంగళవారం ప్రకటించిన ఐఐటీ జెఇఇ (మెయిన్స్) ఫలితాలలో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. జాతీయ కోర్సు ఐఐటీ జెఇఇ (మెయిన్స్) ఫలితాలలో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు పి. మనిచంద్ర సాయి 99.67, డి. ఉమ మహేష్ 97.79, పి. సుందరయ్య 96.14, పి. శ్రీమంత్ 95.76, కే. మహేష్ బాబు 95.57, జి. సాహితీ 94.70, పి యశస్వి 93.37, ఎస్ . సాయి సంజన2 93.17, బి. రోహిత్ గని22 92.93, పెర్సెంటైల్ సాధించారు . జాతీయ స్థాయి జెఇఇ మెయిన్స్ పోటీ పరీక్షలో అత్యధిక పెర్సెంటైల్ సాధించిన విద్యార్థులను కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీశ్ , మాచవరపు కోటీశ్వర్ రావు , యార్లగడ్డ వెంకటేశ్వర రావు , ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య, అకాడమిక్ డీన్ ఏలూరి వంశి కృష్ణ , ఏవో నిరంజన్ కుమార్ , అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.